RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టీన్ BA. L.L.B., M.C.J. వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :259 || హైదరాబాద్ || సోమవారం, డిసెంబర్ 02, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# సీఎంఆర్ఎఫ్ లో కొత్త రికార్డు

- ఏడాదిలోనే రూ.830 కోట్ల సాయం
- ముఖ్యమంత్రి రేవంతన్న ఔదార్యం
- 1.66 లక్షల కుటుంబాలను ఆదుకున్న ప్రజా ప్రభుత్వం
- పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు పునర్జన్మ
- గతంలో సీఎంఆర్ఎఫ్ లో జరిగిన అవకతవకలకు చెక్



**హైదరాబాద్ :**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం... అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రికార్డు నెలకొల్పారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే దాదాపు రూ.830 కోట్లు సీఎంఆర్ఎఫ్ విడుదల చేశారు. రాష్ట్రంలోని 1,66,000 పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్తో లబ్ధి పొందాయి. 2018 నుంచి 2023 వరకు అయిదేండ్లలో అప్పటి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2400 కోట్ల సాయం అందించింది. అప్పటి ప్రభుత్వం సగటున ఏడాదికి రూ.480 కోట్లు ఖర్చు పెడితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క ఏడాదిలోనే రూ.830 కోట్లు సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రజలకు ఆపదలు వచ్చినా, విపత్తులు సంభవించినా ఆదుకునేందుకు నేనున్నానంటూ.. అభయ హస్తం అందించారు. ఈ ఏడాది ఇచ్చిన రూ.810 కోట్లలో రూ.590 కోట్లు సీఎంఆర్ఎప్ ద్వారా సాయం అందించటం గమనార్హం. ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అవసరమైతే ప్రజా ప్రతినిధుల సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ సాయం అందిస్తుంది.

కొన్ని వ్యాధులకు జిల్లా స్థాయిలో అవసరమైన వైద్య చికిత్స సదుపాయం అందుబాటులో లేక హైదరాబాద్? లోని పెద్ద ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. ఖరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో ముందుగానే సీఎం సహాయ నిధిని ఆశ్రయిస్తారు. అటువంటి సందర్భాల్లో నిమ్స్? తో పాటు ఎంఎన్? జే క్యాన్సర్ ఆసుపత్రి, నిలోఫర్, ఈఎన్ టీ, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో చికిత్సలకు అయ్యే అంచనా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. సీఎం సహాయ నిధి నుంచి సంబంధిత ఆసుపత్రికి ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేస్తుంది.

ఈ ఎల్వోసీల జారీలోనూ సీఎం తన ఉదారతను చాటుకున్నారు. ఈ ఏడాదిలోనే 13 వేల మందికి ఎల్ వోసీ లు జారీ చేసింది. సుమారు రూ. 240 కోట్ల ఎల్వోసీలు మంజూరు చేశారు. ఇందులో అత్యధికంగా చిన్న పిల్లలకు అవసరమయ్యే ఆపరేషన్లు, చికిత్సలకు కేటాయించారు.

ప్రాణాపాయంలో ఎవరున్నా సరే.. వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసింది. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే ఎల్వోసీ ఇచ్చే ఏర్పాట్లు చేసింది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయవద్దని, ఆదివారంతో పాటు సెలవు దినాల్లో కూడా ఎల్వోసీలు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించటం గమనార్హం.

గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులకు కూడా అవినీతి చీడ పట్టుకుంది. పేదల పేరిట మెడికల్ బిల్లులు సృష్టించి నిధులను దిగమింగే దందా వెలుగులోకి వచ్చింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్ అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసింది.

పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను కూడా ఆన్లైన్ లోకి తెచ్చింది. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తుదారులే తమ సీఎంఆర్ఎఫ్ సాయం ఏ దశలో ఉందో.. ఎప్పటికప్పుడు స్టేటస్ను తెలుసుకునేలా ఆన్లైన్ వ్యవస్థను రూపొందించారు.

గతంలో కొందరు ప్రజాప్రతినిధుల ఆఫీసుల్లో పని చేసిన సిబ్బంది సీఎంఆర్ఎఫ్ చెక్కులు తమ ఖాతాల్లో వేసుకున్నారు. అటువంటి లొసుగులకు అడ్డుకట్ట వేసేందుకు ఏకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులపై లబ్దిదారుల పేర్లతో పాటు వారి బ్యాంక్ ఖాతా నంబర్ను రేవంత్ సర్కారు ముద్రిస్తోంది.

హాస్పిటల్స్ వెరిఫికేషన్ ప్రక్రియను కఠినతరం చేసి, దొంగ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేయడాన్ని నిరోధించింది. నిజమైన అర్హులకు మాత్రమే సీఎం సహాయ నిధి అందే ఏర్పాట్లు చేసింది.

**ఆ పిల్లలకు పునర్జన్మ**

పుట్టుకతోనే ఈఎన్టీ(మూగ, చెవుడు) సమస్యలతో పుట్టే పిల్లలకు 6 ఏండ్ల లోపల శస్త్రచికిత్సలు చేయించాల్సి ఉంటుంది. అవసరమైన వినికిడి పరికరాలు అమర్చాల్సి ఉంటుంది. లేకుంటే వారు జీవితాంతం మూగ వారిగా ఉండిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ ఆపరేషన్ల ఖరీదు లక్షల్లో ఉండడంతో పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఆపరేషన్లు చేయించుకోలేకపోతున్నారు. అలాంటి పిల్లలు జీవితాంతం చెవులు వినపడక, మాటలు రాని అభాగ్యులుగా ఉంటున్నారని తొలి సమీక్ష సమావేశాల్లోనే వైద్యారోగ్య శాఖ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది.

స్పందించిన ముఖ్యమంత్రి తెలంగాణలో భవిష్యత్తు తరాల్లో చెవిటి, మూగ పిల్లలు ఉండకూడదని, అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఎంత ఖర్చయినా ప్రభుత్వమే అలాంటి పిల్లలకు ఛికిత్సలు చేయాలని ఆదేశించారు. ఎల్వోసీలు ఇచ్చి అటువంటి పిల్లలను ఆదుకోవాలని ఆదేశించారు.

ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 87 మంది పిల్లలకు ఎల్వోసీ ఇచ్చి ఆపరేషన్లు ఇచ్చారు. ఇది తమ పిల్లలకు రేవంతన్న ఇచ్చిన పునర్జన్మ అని పిల్లల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



సీఎంరేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం.

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా

### ఆయన వర్ధంతి సందర్భంగా తీవ్ర భావోద్వేగం



హైదరాబాద్ : మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీసు కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం నాడు ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్ ను కలిశారు. వారిని కలుసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తమ కూమార్తె ప్రియాంక వైద్య విద్య అభ్యసించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి... కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ పార్టీ పోలీసు కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ తనోబా తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి నారాయణ గురు స్ఫూర్తి

- నారాయణ గురు స్ఫూర్తి తో సమానత్వం, మానవత్వం కలిగిన సమాజాన్ని నిర్మిద్దాం
- నారాయణ గురు ఓపెన్ యూనివర్సిటీ సెమినార్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : మానవజాతికి ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు అదే మానవత్వం, సమానత్వమని సందేశం ఇచ్చి.. కేరళ తో పాటు.. యావత్ భారతదేశాన్ని ప్రభావితం చేసిన శ్రీ నారాయణ గురు స్ఫూర్తి తో తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం కేరళ రాష్ట్రం కొల్లం లోని నారాయణ గురు ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నారాయణ గురు ఇంటర్నేషనల్ లిటరసీ, కల్చరల్ ఫెస్టివల్ లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానికంగా నిర్వహించిన సెమినార్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డిప్యూటీ సీఎం ప్రసంగించారు. నారాయణ గురు జీవితాన్ని, బోధనలను స్మరించేందుకు కొల్లం కు చేరుకోవడం తనకు ఒక విలువైన అవకాశం, గొప్ప గౌరవమని డిప్యూటీ సీఎం తెలిపారు. సమానత్వంపై నారాయణ గురుకు ఉన్న ధ్రుడమైన అభిప్రాయం, మానవత్వం, సమానత్వం అనే సందేశాలు నేటి కాలంలో ప్రధానంగా మారాయని తెలిపారు. నారాయణ గురు ఒక ఆధ్యాత్మిక నాయకునికి మించిన వారని ఒక సంస్కరణ వాది, తత్వవేత్త మరియు విప్లవకారుడు అని అభివర్ణించారు. కేరళ సమాజంలోని వివిధ కులాల్లో అన్యాయాలను నిర్మూలించడం ద్వారా ఆయన సమాజాన్ని సరికొత్తగా తీర్చిదిద్దారని వివరించారు. అరువిప్పురం శ్రీ శివాలయం స్థాపన ఆయన చేసిన సాధారణ ఆధ్యాత్మిక చర్య కాదు అది కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక సాహసోపేతమైన ప్రకటన అని తెలిపారు. ఈ ప్రకటన కేవలం కేరళనే కాదు భారతదేశ మొత్తాన్ని ప్రభావితం చేసింది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు, నారాయణ గురు ల మధ్య పోలికలు ఉన్నాయని అన్నారు. నారాయణ గురును స్మరించుకునే సందర్భంలో మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం సముచితం అని తెలిపారు. నారాయణ గురు సమాజంలోని మార్పును స్ఫూర్తి పరచగా, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని స్థిరపరిచారని తెలిపారు. ఇద్దరి వారసత్వాలు మన దేశ చరిత్రలో న్యాయానికి, సమానత్వానికి కొండంత ఆధారంగా నిలిచాయని తెలిపారు. కేరళ రాష్ట్ర సామాజిక పురోగతికి నారాయణ గురు నేత్రుత్వం ప్రధాన కారణం అని అభివర్ణించారు. విద్యనే విముక్తికి మార్గమని కేరళను విద్యావంతమైన, ఆరోగ్యకరమైన మరియు లింగ సమానత్వం కలిగిన ఒక రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నారాయణ గురు పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య ఆలోచనల్లో సారూప్యత ఉందని తెలిపారు. తెలంగాణలో కొమురం భీం, చాకలి ఐలమ్మ నారాయణ గురు తరహాలోని సమానత్వం కోసం తిరుగుబాటు చేశారని వివరించారు. ఈ రెండు ప్రాంతాలు సమానత్వం, న్యాయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి అని తెలిపారు.

ఆధునిక భారతదేశంలో విభజనలపై నారాయణ గురు సమైక్యత సందేశం మరింత కీలకంగా మారింది అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం ముందుకు సాగాలి సామాజిక, ఆర్థిక సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. నారాయణ గురు కేవలం ఒక కల మాత్రమే కనలేదు, ఆ కలను నిజం చేసేందుకు సాహసోపేతమైన చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇప్పుడు మన కర్తవ్యం ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం, విభజనలను అధిగమించి ప్రతి ఒక్కరూ న్యాయంగా గౌరవంగా జీవించే సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నారాయణ గురు జీవిత స్ఫూర్తిని మనమంతా స్వీకరించి సమానత్వం, న్యాయం, మానవత్వం కలిగిన సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ విధంగా మనం కేవలం ఆయనకు గౌరవం ఇవ్వడమే కాదు మన భారతదేశానికి ఉన్న ప్రత్యేకతను కూడా ఉజ్వలంగా నిలిపే బాధ్యతను మనందరం నిర్వర్తించినట్లు అవుతుందని తెలిపారు.



# ఇక దేశ ఆర్థిక అభివృద్ధి ఉండబోదు

న్యూ డిల్లీ డిసెంబర్ 1 : భారత స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయి 5.4 శాతానికి చేరుకుందని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం అన్నారు. రైతులు, కార్మికులు, మధ్యతరగతి, పేదలు ఆర్థికంగా అవస్థలు ఎదుర్కొంటుంటే, ప్రయోజనాలు కొంతమంది బిలియనీర్లకే పరిమితమైతే భారత ఆర్థిక వ్యవస్థ పురోగమించబోదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు." భారతదేశం స్థూల జాతీయోత్పత్తి వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయికి, అంటే 5.4%కి పడిపోయింది. విషయమేమిటంటే భారత ఆర్థిక వ్యవస్థ కేవలం కొద్దిమంది బిలియనీర్లకు మాత్రమే ప్రయోజనాలు అందుతున్నంత కాలం రైతులు, కార్మికులు, మధ్యతరగతి మరియు పేదలు వివిధ ఆర్థిక సమస్యలతో పోరాడుతున్నంత కాలం భారత ఆర్థిక వ్యవస్థ పురోగమించదు" అని కాంగ్రెస్ నాయకుడు 'ఎక్స్' లో (ఇదివరకటి ట్విట్టర్) పోస్ట్ చేశారు. బంగాళదుంపలు, ఉల్లి ధరలు దాదాపు 50 శాతం పెరగడంతో రిటైల్ ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరిగిందని, రూపాయి విలువ 84.50కి పడిపోయిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు."ఈ వాస్తవాలను పరిశీలించండి, పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో గమనించండి: రిటైల్ ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠ స్థాయి 6.21 శాతంకి



పెరిగింది. గతేడాది అక్టోబర్తో పోలిస్తే ఈ ఏడాది బంగాళదుంపలు, ఉల్లిపాయల ధరలు దాదాపు 50 శాతం పెరిగాయి. రూపాయి కనిష్ట స్థాయి 84.50కి చేరుకుంది. నిరుద్యోగం ఇప్పటికే 45 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టింది' అని రాహుల్ అన్నారు. గత ఐదేళ్లలో కూలీలు, ఉద్యోగులు, చిన్న వ్యాపారుల ఆదాయం స్తంభించిపోయింది లేదా గణనీయంగా తగ్గిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు."మొత్తం అమ్మకాలలో అందుబాటు ధరల గృహాల వాటా గత ఏడాది 38 శాతం నుండి 22 శాతానికి పడిపోయింది. ఎఫ్ఎంసిజి ఉత్పత్తులకు ఇప్పటికే డిమాండ్ తగ్గుతోంది. గత 10 ఏళ్లలో కార్పొరేట్ పన్ను వాటా 7 శాతం తగ్గగా, ఆదాయపు పన్ను 11 శాతం పెరిగింది. నోట్ల రద్దు, జిఎస్టీ కారణంగా ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగ వాటా 50 ఏళ్లలో కనిష్ఠంగా 13 శాతానికి పడిపోయింది. ఇటువంటి పరిస్థితిలో, కొత్త ఉద్యోగ అవకాశాలు ఎలా సృష్టించబడతాయి? "అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

# భూమిని కాపాడుకుందాం

## – మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ : జీవమున్న ఏకైక గ్రహమైన భూమిని భవిష్యత్ తరాల మనుగడుకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై వుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. మనుషులకు ప్రాణాధారమైన గాలి, నీరు, నేల రోజు రోజుకీ విషతుల్యమై, ప్రాణాలను హరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణ దిశగా ప్రభుత్వానికి సహకరిస్తూ, విధిగా ఉద్యమించాల్సిన అత్యయిక పరిస్థితి నెలకొన్నదని మంత్రి సురేఖ తెలిపారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినం ( డిసెంబర్ 2) సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు కాలుష్య నియంత్రణ పై తన భావాలను పంచుకున్నారు. భారతదేశంలో 1984 డిసెంబర్ 2 న మధ్యప్రదేశ్ లోని భోపాల్ లోని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఘోరమైన పారిశ్రామిక విపత్తుగా నిలిచిందని మంత్రి సురేఖ అన్నారు. ఈ దుర్ఘటనలో విడుదలైన ప్రమాదకరమైన మిథైల్ ఐసోసైనేట్ అనే విష రసాయనంతో కూడిన గాలిని పీల్చి వేల మంది మరణించగా, దాదాపు 6 లక్షల మంది ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం నాడు దేశాన్ని కంపింపచేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘోర దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏడాది డిసెంబర్ 2 న జాతీయ కాలుష్య నియంత్రణ దినాన్ని జరుపుకుంటున్నామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పరిశ్రమల కాలుష్యాన్ని నివారించడంతో పాటు కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాడేలా ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ రోజున జాతీయ కాలుష్య నియంత్రణ దినాన్ని జరుపుకుంటున్నామని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ యేడు "స్వచ్ఛమైన గాలి, పచ్చని భూమి – సుస్థిరమైన జీవనం వైపు అడుగు" అనే నేపథ్యంతో ప్రజలకు కాలుష్య నియంత్రణ పై అవగాహన కల్పిచే దిశగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కాలుష్య నియంత్రణ దినాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పెరుగుతున్న వాయు కాలుష్యంపై అవగాహన కల్పించడం, పారిశ్రామిక విపత్తులను నిర్వహణ, నియంత్రణ పై కార్యక్రమాలు చేపట్టడం, మానవ నిర్లక్ష్యం వల్ల రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యంతో సంభవిస్తున్న దుష్పరిణామాలు, కాలుష్య నియంత్రణకై ఆచరించాల్సిన కార్యాచరణను ప్రచార చేయడం, పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి సురేఖ వివరించారు. ప్రతి ఏటా మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ కాలుష్యం కారణంగా సంభవిస్తున్న లక్షలాది మరణాలు కాలుష్య తీవ్రత ఏ స్థాయిలో పెరుగుతూ పోతుందో తెలియజేస్తున్నదని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కాలుష్య నియంత్రణ దినం స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పర్యావరణ అనుకూల వస్తువులను వాడటంతో పాటు, మొక్కలను నాటుతూ, పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం అందించాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాచరణకు తోడుగా ప్రజలు ఉద్యమిస్తేనే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## మైనార్టీల భద్రత గాలిలో దీపం

మతపరమైన హింసకు బంగ్లాదేశ్ ఆలవాలంగా మారుతోంది. షేక్ హసీనా గత ఆగస్టులో ప్రధాని పదవిని వదిలి, ఇండియాలో తలదాచుకున్నప్పటినుంచీ బంగ్లాదేశ్ లోని మతఛాందసవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం పరిపాటిగా మారింది. ఒక అంచనా ప్రకారం గత ఐదు నెలల్లో హిందువులపై 200కి పైగా దాడులు జరిగాయి. తొమ్మిదిమంది చనిపోగా, వందల సంఖ్యలో హిందువులు గాయపడ్డారు. భారీయెత్తున హిందువుల ఆస్తులు విధ్వంసానికి గురయ్యాయి. బంగ్లాదేశ్ లో శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి? నోబెల్ శాంతి బహుమతి విజేత మహమ్మద్ యూనుస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా, ఈ దాడులు పెరిగాయే తప్ప తగ్గిన దాఖలాలు కనిపించడం లేదు. తాజాగా ఇస్కాన్ మాజీ అధికార ప్రతినిధి, బంగ్లాదేశ్ సనాతన్ జాగరణ్ మంచ్ నేత అయిన చందన్ కుమార్ దాస్ అలియాస్ చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్టుతో ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లాయి. పదిహేడు కోట్ల బంగ్లా జనాభాలో హిందువుల సంఖ్య కోటిన్నరకు మించదు. ఇతర మైనారిటీ వర్గాల సంఖ్య మరింత అల్పం. హిందువులలో అధికశాతం ఓటర్లు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ పార్టీకి మద్దతు ఇస్తారనే దుగ్ధతో, అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు హసీనా ప్రభుత్వంపై పెల్లుబుకిన ప్రజాగ్రహం, ఇప్పుడు హిందువులపైకి మళ్ళింది. వారిపై మతఛాందసవాదులు దాడులకు పాల్పడుతూ, ఆస్తులను విధ్వంసం చేస్తూ వికృతానందం పొందుతున్నారు. చిట్టగాంగ్ లో ఇటీవల జరిగిన ఓ భారీ బహిరంగ సభలో జాతీయ పతాకానికంటే ఎత్తులో కాషాయ జెండాను ఆవిష్కరించి, తమ దేశ పతాకాన్ని అగౌరవపరిచారంటూ వచ్చిన ఓ ఫిర్యాదును ఆధారంగా చేసుకుని అక్కడి పోలీసులు కృష్ణదాస్ ను అరెస్టు చేసి, జైలుకు పంపారు. అంతటితో ఆగకుండా కృష్ణదాస్ తోపాటు మరో 18మంది బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు.

చిట్టగాంగ్ లోని పుండరీక ధామ్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న కృష్ణదాస్ హిందువుల రక్షణకోసం పోరాటం సాగించడంలో ముందు వరసలో ఉంటున్నారు. హిందువుల పరిరక్షణకోసం ఆయన ఎనిమిది డిమాండ్లు చేసి, వాటి సాధనకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. హిందువులపై జరుగుతున్న దాడులపై విచారణకు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం, బాధితులకు పరిహారం చెల్లించడం, ధ్వంసమైన ఆస్తులకు పరిహారం చెల్లించడం వంటివి ఆయన డిమాండ్లలో ప్రధానమైనవి. ఇటీవల జరిగిన అల్లర్ల నేపథ్యంలో యూనుస్ మైనారిటీ వర్గాల ప్రతినిధులతో చర్చలు జరిపినా, జాగరణ మంచ్ డిమాండ్లపై మాత్రం పెదవి విప్పలేదు. మైనారిటీలపై దాడులు జరిగితే తాను పదవినుంచి వైదొలగుతానని మొదట్లో ప్రకటించిన యూనుస్ ఇప్పుడు స్వరం మార్చారు. తమ దేశంలో జరుగుతున్నవి మతపరమైన దాడులు కావంటూ దౌర్జన్యకారులకు వత్తాసు పలకడంతో విస్తుపోవడం ప్రజాస్వామికవాదుల వంతయింది. మరోవైపు కృష్ణదాస్ చేస్తున్న పోరాటం మత ఛాందసవాదులకు కంటగింపుగా మారింది.

ఆయన అరెస్టుతో శాంతించని దౌర్జన్యకారులు హిందూ దేవాలయాలపై మూకుమ్మడి దాడులు జరిపి విధ్వంసం సృష్టిస్తున్నారు. కృష్ణదాస్ అరెస్టు అనంతరం, తమ దేశంలో ఇస్కాన్ కార్యకలాపాలను నిషేధించాలంటూ దాఖలైన ఓ పిటిషన్ ను ఢాకా హైకోర్టు కొట్టివేయడం బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్య వ్యవస్థ కొన ఊపిరితోనైనా బతికి ఉందనడానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బంగ్లాదేశ్ కు చెందిన ఓ జాతీయ పత్రిక నిర్వహించిన తాజా సర్వేలో దేశంలోని 49 జిల్లాల్లో హిందువులపై దాడులు జరిగినట్లు వెల్లడి కావడం అక్కడ ప్రజాస్వామ్య పతనావస్థను కళ్లకు కడుతోంది. అంతేకాదు, ఆ దేశంలో మతపరమైన హింస క్రమేపీ పెరుగుతోందని రెండేళ్ల క్రితమే ఆమ్నెస్టీ ఇంటర్నెషనల్ ఆందోళన వ్యక్తం చేసింది. అయినా కనువిప్పు కలగని యూనుస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తాజాగా జరుగుతున్న దాడులపట్ల కూడా ఉదాసీన వైఖరి కనబరచడమే ఆశ్చర్యకరం. ఈ నేపథ్యంలో బంగ్లాను కట్టడి చేసేందుకు భారత్ రంగంలోకి దిగవలసిన ఆవశ్యకత కనబడుతోంది. మైనారిటీల భద్రతకు చర్యలు తీసుకోవాలంటూ భారత్ పదేపదే చేస్తున్న విజ్ఞప్తులను బంగ్లాదేశ్ పెడచెవిన పెట్టడమే కాదు, పరిస్థితిని భారత్ తప్పుదోవ పట్టిస్తోందంటూ నిరసించడం యూనుస్ ప్రభుత్వం తెంపరితనానికి నిదర్శనం. విజ్ఞప్తులు, విన్నపాలతో యూనుస్ ప్రభుత్వం దారికి వస్తుందన్న ఆశలు సన్నగిల్లుతున్న నేపథ్యంలో భారత్ ఆంక్షల కొరడా విధించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

# ఆధునిక బానిసత్వ సంకెళ్లను తొలగించలేమా !


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

బానిసత్వం రూపు మారేచుకుంటున్నది. నాటి వెట్టిచాకిరి లాంటి బానిసత్వ రూపాలు నేడు మారిపోయి నూతన రూపును సంతరించుకుంటున్నాయి. బలవంతపు వివాహాలు, మానవ అక్రమ రవాణా, బలవంతపు శ్రమ దోపిడి, బాల కార్మిక దురాచారం, లైంగిక వేధింపులు లేదా దోపిడి, యుద్ధ సమయాల్లో బాలల్ని వాడుకోవడం లాంటి సమకాలీన బానిసత్వ రూపాలు నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుండడం విచారకరం, ఆక్షేపణీయం. ఇలాంటి ఆధునిక బానిసత్వ సంకెళ్లలో 50 మిలియన్ల ప్రపంచ అభాగ్యులు మగ్గడం సోచనీయం. వీరిలో 28 మిలియన్ల ప్రజల బలవంతపు శ్రమ దోపిడి, 22 మిలియన్ల బలవంతపు వివాహాలు ఉన్నాయి. ప్రతి 8 మందిలో ఒక్కరు బలవంతపు శ్రమ దోపిడీకి, సగం మంది పిల్లలు బలవంతపు లైంగిక సంబంధాలను కలిగి ఉంటున్నారు. బలవంతపు శ్రమ దోపిడీ 86 శాతం ప్రైవేట్ రంగాల్లోనే జరుగుతున్నది. బలవంతపు శ్రమ దోపిడీకి గురి అవుతున్న ప్రతి ఐదుగురు మహిళలు/బాలికల్లో నలుగురు బలవంతపు లైంగిక దోపిడీకి లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 150 మిలియన్ల బాల కార్మికులు ఉన్నారంటే నమ్మశక్యంగా లేదు. పేదరికం, వివక్ష, సంక్షోభాలు లేదా యుద్ధాల వంటి కారణాలతో అభాగ్యుల నిస్సహాయ స్థితులను ఆసరాగా చేసుకోని చెప్పు కింద పురుగు వలె బానిసత్వ కోరల్లో బంధించి వారి బతుకులను నలిపి వేయడం నేడు సాధారణ కావడం సిగ్గు చేటు. ఈ విష వలయంలో మహిళలు, పిల్లలు కూడా చిక్కి శల్యం కావడం కడు విచారకరం. సమకాలీన బానిసత్వ రూపాల నిర్మూలన: అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, ఐఎల్ఓ) వివరాల ప్రకారం ఆధునిక బానిసత్వ దురాచారాలు ప్రపంచ దేశాలన్నింటిలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్య ఆదాయ, అధిక ఆదాయ దేశాల్లో ఇవి ఎక్కువగా కనిపించడం బాధాకరం. ఆధునిక బానిసత్వ రూపాలను రూపుమాపడానికి, అవగాహన పెంచడానికి, బానిసత్వ సంకెళ్లను తొలగించడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున ఐరాస-ఐఎల్ఓ నేతృత్వంలో "అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 02 డిసెంబర్ 1949న ఐరాసలో నిర్వహించిన వేశ్య వృత్తితో పాటు ఇతర అక్రమాల నిర్మూలన సమావేశానికి గుర్తుగా ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున 'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం'గా పాటిస్తున్నారు. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం-2024 థీమ్‌గా "సమకాలీన బానిసత్వ రూపాల నిర్మూలన" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది.

పరిశ్రమలు, గృహ సేవలు, వ్యవసాయ, సేవారంగాల్లో ఆధునిక బానిసత్వమైన బలవంతపు శ్రమ దోపిడ పెచ్చరిల్లిపోతున్నట్లు తెలుస్తున్నది. కొంత వరకు బలవంతంగా బిక్షాటన, అక్రమాలు చేయించడం కూడా జరుగుతున్న విషయం మరిచి పోరాదు. పిల్లలను, మహిళలను సహితం బానిసత్వ మురికి కూపాల్లోకి నెట్టడం అమానవీయం, ఆక్షేపణీయం. డిజిటల్ యుగంలో కూడా ఇలాంటి బానిసత్వ రూపాలు కనిపించడం నేటి మానవ సమాజానికి సిగ్గు చేటు. ఇప్పటికైనా బానిసత్వ దురాచారాలకు దూరంగా సుస్థిరాభివృదికి దగ్గరగా జరుగుతూ, 2030 నాటికి బానిసత్వమే కనిపించని ప్రపంచాన్ని చూద్దాం, ఆ దిశగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం.

# మానవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం

సరిగ్గా 40 ఏళ్ల క్రితం 1984 డిసెంబర్ 2న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో ఒక ఫ్యాక్టరీలో నుంచి వెలువడిన విష వాయువులు వేలాది మంది ప్రాణాలను క్షణాలలో బలి గొన్నాయి. ఈ ఘోర కలిని అందరూ గుర్తుంచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 2ను 'జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం'గా ప్రకటించింది. 1984 డిసెంబర్ 2న అర్ధరాత్రి సమయంలో భోపాల్ నగరం గాఢ నిద్రలో ఉన్న సమయంలో 41 టన్నుల మిథైల్ ఐసోసైనేట్ అనే విష వాయువు లీక్ కావడం వలన నిమిషాల వ్యవధి లోనే 2259 మంది అమాయక ప్రజలు మరణించారు. మరో 72 గంటల్లో 3487 మంది అసువులు బాశారు. అనంతరం ఈ దుర్ఘటన వల్ల 8 నుంచి 10 వేల మంది, మొత్తంగా 25,000 మంది ఈ గ్యాస్ లీకేజీ వలన ఉత్పన్నమైన పరిణామాలతో మరణించినట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. అంతే కాకుండా పరోక్షంగా 500,000 పైగా ప్రజలు ఈ దుర్ఘటన వలన ఏర్పడిన అనారోగ్యాల బారిన పడ్డారు. ఇది ప్రపంచం లోనే అతిపెద్ద పారిశ్రామిక కాలుష్య ఘోరకలి. దీని కారణంగా కొందరుఇంకా చికిత్సలు పొందు తూనే ఉన్నారు. ప్రపంచ విషయానికి వస్తే యునైటెడ్ కింగ్డం చరిత్రలో అత్యంత భయంకరమైన కాలుష్య సంఘటన లండన్ పై డిసెంబరు 4 1952 న ఏర్పడిన మహా స్మోగ్ రూపంలో జరిగింది. కేవలం 6 రోజులలో 4000 మంది చని పోయారు, తరువాతి మాసాలలో 8000 చని పోయారు. 1979 లో యు ఎస్ ఎస్ ఆర్ లోని స్వేర్డ్ లోవ్స్క్ దగ్గర ఒక బయలాజికల్ ఆయుధాలను తయారు చేసే లాబొరేటరీలో జరిగిన ప్రమాదం లో లీక్ అయిన ఆంత్రాక్స్ స్పోర్ల వలన వందలమంది సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికాలో నేటి వరకు అతి పెద్ద కాలుష్య ప్రమాదము 1948 సంవత్సరం అక్టోబరు చివర్లో దోనోర, పెనన్ పెనన్ సిల్ వెనియా లో జరిగింది. దీనివలన మొత్తం 20 మంది మృతిచెందగా 7000 పైగా క్షత గాత్రులయ్యారు. పరిశ్రమల నుంచి, వాహనాల నుంచి వచ్చే వ్యర్థాలు గాలిని, నీటిని, భూమిని, అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవి. కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరిగి పోతున్నది. భూగోళం అగ్నిగోళంగా మారు తోంది. ప్రస్తుతం ఉన్న రీతిలోనే వాతావరణ కాలుష్యం పెరిగితే ఈ శతాబ్దపు అంతానికి భూ తాపం 3.5 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగి ప్రళయ విలయాలు సంభవించి జీవుల మనుగడ కష్టమవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పరిసరాల కాలుష్యం నేడు మనిషి మనుగడకే ప్రమాదం కలిగించే స్థాయికి చేరుకున్నది. వాయు కాలుష్యములు ఎక్కువగా



ఉన్న ప్రపంచ పట్టణాలలోని పిల్లలు ఉబ్బసం, నిమోనియా, ఇతర శ్వాసకోస సంబంధమైన జబ్బుల బారిన పడే అవకాశాలు ఎక్కువ. వాయు కాలుష్యం సామాన్యముగా జనసాంద్రత అధికంగా కలిగిన మహా నగరాలలో, ముఖ్యముగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఎక్కడైతే పర్యావరణ నియమ నిబంధనలు అమలులో లేవో లేక నామమాత్రంగా వున్నాయో, అక్కడ కూడు కొంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా జన సాంద్రత అధికంగా కలిగిన ప్రదేశాలలో కాలుష్యం అనారోగ్య కరమైన స్థాయిలలో ఉంటుంది. వాయుకాలుష్యం, నీటి కాలుష్యం, భూ కాలుష్యం, ధ్వని కాలుష్యం, సముద్ర కాలుష్యం, ఉష్ణ కాలుష్యం, వ్యర్థ ఘన పదార్థాల కాలుష్యం, రేడియో ధార్మిక కాలుష్యం తదితరాలు కూడా కాలుష్య కారకాలు. కాలుష్య కారకాలు ఉత్పన్నమగు విధానాలు ప్రకారం రెండు రకములుగా విభజింపవచ్చు - ప్రాథమిక లేదా ద్వితీయ రకాలు. సాధారణంగా ప్రాథమిక కాలుష్య కారకాలు ఏదైనా ప్రక్రియ నుండి నేరుగా ఉత్పన్నమైయ్యే పదార్థాలు. ఉదాహరణకు అగ్ని పర్వతముల నుండి వచ్చే బూడిద, మోటారు వాహనముల నుండి వచ్చే కార్బన్ మోనాక్సైడ్ లేక ఫ్యాక్టరీ ల నుండి వచ్చే సల్ఫర్ డై ఆక్సైడ్ లాంటివి. ద్వితీయ రకపు కాలుష్య కారకాలు నేరుగా ఉత్పన్నం కావు. ప్రాథమిక కాలుష్య కారకాలు చర్యలకు లోనవ్వడం వల్ల లేక వాయువులో కలిసినందు వల్ల ద్వితీయ కాలుష్య కారకాలు ఏర్పడుతాయి.

పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించ టానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య భూతాన్ని తరిమి వేయడానికి పలు చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నాయి. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయు కాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఇంకా 1986వ సంవత్సరంలో "పర్యా వరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విష వాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణం లోకి వదలాలి. అంతేకాక ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణు రియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపు వర్గంగా వర్గీకరించింది. తెలంగాణ లోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# మాసానాం మార్గశీర్షోహం"



బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్
మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః

"వేదాలలో సామవేదాన్ని, ఛందస్సుల్లో గాయత్రీ ఛందస్సును, మాసాలలో మార్గశిర మాసాన్ని, రుతువులలో వసంత రుతువును" అంటూ సాక్షాత్తూ శ్రీ కృష్ణ పరమాత్ముడు భగవద్గీతలోని విభూతియోగంలో చెప్పిన శ్లోకమిది. కార్తికేయుడు, కాలభైరవుడు, దత్తాత్రేయుడు, వంటివారితో పాటు స్వయం భగవానుముఖతః ప్రకటితమైన శ్రీమద్భగవద్గీత అవతరించిన మాసం.

విభూతి యోగంలోనే "నక్షత్రాణ మహం శశీ" అన్నారు. చంద్రుడు తారా నాథుడు. "మాసాలలో మార్గశీర్షం- నక్షత్రాలలో చంద్రుడు"- మృగశిరా నక్షత్రయుక్త పౌర్ణమాసి మార్గశీర్షం - ఈ మాసమునకు అధినాథుడు చంద్రుడు. మృగశిరా నక్షత్రమునకు కూడ చంద్రుడే అధినాథుడు. ఇంకే నక్షత్రానికి చంద్రుడు ఆధినాథుడు కాడు. నక్షత్రములు మృగశిరాదిగ నెలలు, మార్గ శీర్షమాదిగా లెక్కించెడివారు. అందువలన మార్గశిర మాసమునకు భగవానుడు ప్రాధాన్యత కలిగించారు. విషవత్తు అంటే రాత్రి దివసముల సమాన కాలము. మృగశిరా నక్షత్రముతో మనపూర్వ రుషులు విషువత్తు నిర్ణయం గావించారు. మృగశిరా విషువత్తుతో మొదలయ్యే కాలం మార్గశీర్షం. మార్గశిర మాసానికి ఇంకొక ప్రాముఖ్యం ఉంది. పరమ పవిత్రమైన గోదాదేవి వ్రతం ఆరంభించి ఉపనిషత్తుల్యములైన పాశురములను అనుగ్రహించినది. "మార్గళంగల్ మదినిజైన్ద నన్నాళాల్ మార్గశిరము వచ్చినది. పూర్ణ చంద్రునితో కూడిన శుక్లపక్షము - వైష్ణవమాసము - మార్గశీర్షము అనగా భగవంతుని పొందుదారి- "నారాయణనే నమక్కే" అని శరణాగతి. భాగవతం దశమ స్కంధంలోనే భగవంతుని వెదకెడి త్రోవలో హేమంతంలో ప్రధమ మాసంలో నందప్రజ కుమారికలు భగవత్ ప్రసాదం "హవిష్యం భుంజాన:" కాత్యాయనీ వ్రతం చేయుటకు పూనుకొన్నారని ప్రమాణం ఉన్నది. మార్గశిరం తొమ్మిదవ మాసం. మృగశిరా నక్షత్రంతో కూడిన పౌర్ణమి గల మాసం మార్గశిరం. మార్గశీర్షం పరమ పవిత్రం.

నక్షత్ర మండలంలో మూడు నక్షత్రాలు శీర్షాకృతిని పోలి ఉన్నందున "మృగశీర్ష" అని పేరువచ్చింది. రాశి అధి పతి గురుడు, సూర్యచంద్రుల సమాగమమును సంతరించుకున్న ఈ మాసం విష్ణు ఆరాధనతో మోక్షదాయిని అయింది. ఒకప్పుడు మార్గశిరంలోనే సంవత్సరారంభం ఉండినట్లు వాడకంలో ఉంది. భాగవత దశమ స్కందంలో బమ్మెర పోతనామాత్యుడు, గోపభామలు "మార్గశీర్షవ్రతం" జరిపారని పేర్కొన్నాడు. కోటిసూర్య గ్రహణ స్నాన తుల్య ఫలాన్ని ఇచ్చే మార్గశిర శుక్ల ప్రతిపద, ఉమామహే శ్వర, అనంత తృతీయ, యోగ తృతీయ, నామ తృతీయ, అనబడే శుక్ల తృతీయ నాడు రంభావ్రతం, చవితి నాడు వినాయక చతుర్థి వ్రతం, పంచమి నాడు దక్షిణాత్యుల నాగపూజ, శివుని రెండవ కుమారుడు, కుమారస్వామి, కార్తికేయుడు స్కందుడు, గుహుడు, షణ్ముఖుడైన సుబ్రహ్మణ్య స్వామిని కొలిచే సుబ్బారాయుడి షష్టినాడు స్కంద వ్రతం, బ్రహ్మచారి పూజ, సర్పపూజ, సప్తమి సూర్య ఆరాధన, నందా సప్తమీ వ్రతం, అష్టమి నాడు కాల భైరవ పూజ, నవమి నాడు నందిని దేవి పూజ, దశమి నాడు ఆరోగ్య వ్రతం, మోక్షదైకాదశి, సౌఖ్యదైకాదళి అని పిలువబడే ఏకాదశి విష్ణు ఆరాధన, త్రయోదశి హనుమత్ వ్రతం, ద్వాదశి నాడు తెలుగు వారి ఇలవేలుపు అయిన వేంకటేశ్వరుని పుష్కరిణికి తీర్థదినంగా, త్రయోదశిన గోదావరి ప్రాంత హనుమజ్జయంతిగా, చతుర్దశి దత్తాత్రేయ ఆరాధన పౌర్ణమి నాడు దత్తజయంతి, చంద్రపూజ, యమా రాధన, కృష్ణపక్ష ద్వాదశి మల్లన్న ద్వాదశిగా, చతుర్ధశి మాస శివరాత్రి, వ్రత నిష్ణాపరులకు ఆచరణలో ఉన్నాయి. కార్తిక పౌర్ణమి నుండి మార్గశిర పౌర్ణమి వరకు యమధర్మ రాజు కోరలు తెరుచుకొని ఉంటాడు, ఈ రోజుల్ని యమ దంష్ట్రులుగా చెబుతారు. ఈ కాలంలో జనం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడు తుంటారు. మార్గశిర పౌర్ణమితో ఈ అనేక రకమైన వ్యాదులు, అనారోగ్య సమస్యలు తొలగుతాయి కాబట్టి యముని పట్ల కృతజ్ఞత పూర్వకం గా మార్గశిర పౌర్ణమినాడు యమధర్మ రాజుని ఆరాధిస్తారు. ఈ పౌర్ణమిని కోరల పున్నమి, నరక పౌర్ణమి అని కూడా పిలుస్తారు.

మహర్షి అత్రి, మహా పతివ్రత అనసూయలకు మార్గశీర్ష పౌర్ణమి నాడు గురు స్వరూపంగా త్రిగుణాత్ముడు, త్రిముఖ దేహుడు దత్త రూపంలో జన్మించిన "దత్తాత్రేయుని జయంతి"ని మహారాష్ట్ర, తెలుగు రాష్ట్రాలలో వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఇవి కాకుండా ధనుర్మాసం, లక్ష్మీవారం గురువారం, షష్టీవారాలు ప్రసిద్ధాలు. జ్ఞానమును పెంపొందించే ధనుర్మాసంలో ఓంకారాన్ని ధనువుగా, ఆత్మను బాణంగా, బ్రహ్మమును లక్ష్యంగా చేసుకుని, సాధకులు నిర్మల, నిశ్చల మనస్కులై ఏకాగ్రత చిత్తంతో ధ్యానం చేస్తే, త్వరగా లక్ష్య సిద్ధి కలగు తుందనేది విశ్వాసం.

# చందమామతో బి.ఎన్.రెడ్డికి విడదీయరాని అనుబంధం

బి.నాగిరెడ్డి... తెలుగు చిత్ర పరిశ్రమ నుండి విడదీయ జాలని బంధం, అనుబంధం కలిగిన ప్రతిభాశాలి. ఆయన ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రచురణ కర్తగా తెలియకున్నా, "చందమామ" పేరు తీయగానే గుర్తొచ్చే పేరు చక్రపాణి తో పాటు రెడ్డి పేరే. బొమ్మిరెడ్డి నాగిరెడ్డి (డిసెంబర్ 2, 1912 – ఫిబ్రవరి 25, 2004) తెలుగు సినీ నిర్మాత, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత. బి.ఎన్.రెడ్డిగా సుపరిచితు లైన బొమ్మిరెడ్డి నాగిరెడ్డి డిసెంబర్ 2, 1912న కడప జిల్లా, కొండాపురం మండలంలోని పొట్టిపాడు గ్రామం లో అమ్మమ్మ ఇంట, రైతు కుటుం బంలో జన్మించాడు. ఈయన స్వ స్థలం, సింహాద్రిపురం మండలం లోని వై.కొత్తపల్లిలో ఒక ఉపాధ్యాయుడి వద్ద చదువుకున్న నాగిరెడ్డి పది, పన్నెండేళ్ళు వచ్చే నాటికే పురాణేతిహాసాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకో గలిగాడు. అవన్నీ ఆయన ఆలోచనా విధానాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయి. యువకుడుగా ఆయన స్వాతంత్ర్యో ద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. ఖాదీ ఉద్యమంలో పాల్గొన్నాడు. ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించాడు. క్రమంగా ప్రచురణ రంగ ప్రవేశానికి అదే దోహదం చేసింది. ఆంధ్రజ్యోతి అనే సామాజిక–రాజకీయ పత్రికను ప్రారంభించాడు. అప్పుడే చక్రపాణి సాహచర్యం లభించింది. ఇద్దరూ కలిసి పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక పత్రికను తీసుకు రావాలను కున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందడానికి ఒక నెల ముందుగా "చందమామ" ఆవి ర్భావం జరిగి దినదిన ప్రవర్ధమానం కాసాగింది. ఆ తర్వాత ఆయన సినిమా నిర్మాణ రంగ ప్రవేశం చేశాడు. 1974లో ఆయన దృష్టి వైద్యరంగం మీదికి మళ్ళింది. మద్రాసులో రెండు ఆసుపత్రులను నెల కొల్పాడు. కఠినశ్రమ, నిరాడం బరత, వినయం, నిర్దిష్ట పథకాలు రూపొందించడం, ఆయన సహజ గుణాలు. ఆయన పలికే ప్రతి మాటలోనూ, చేసే ప్రతి పనిలోనూ భారతీయ తాత్విక దృష్టి, ముఖ్యంగా భగవద్గీత ప్రబోధించే కర్మసిద్ధాంత ప్రభావం స్పష్టంగా కనిపించేది. మొదట్నుంచి నాగిరెడ్డికి పబ్లిసిటీ విభాగం పట్ల ఆసక్తి ఉండేది. ఆయన అన్న బి.ఎన్.రెడ్డి స్థాపించిన వాహినీ సంస్థలో భాగస్వామిగా చేరాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో (1941లో) వాళ్ళ సరుకు తీసుకువెళ్తున్న ఓడ బాంబు దాడిలో ధ్వంసం కావడంతో పెద్ద మొత్తంలో నష్టం వచ్చింది. ఆ పరిస్థితుల్లో వ్యాపారం కొనసాగించ లేక తన స్వగ్రామమైన ఓరంపాడు చేరాడు. ఆ తర్వాత వాహినీ వారి భక్తపోతనకు దర్శకత్వం వహించిన కె.వి.రెడ్డి నాగిరెడ్డిని మద్రాసుకు పిలిపించి ఆ చిత్రం తాలూకు పబ్లిసిటీ వ్యవహారాలు అప్ప జెప్పాడు. సరిగ్గా అదే సమయంలో జెమినీ వారి బాలనాగమ్మ విడుదలైంది. జెమినీ వారు తమ చిత్రాలకు పెద్ద ఎత్తున ప్రచారం చేయిస్తారు. దానికి దీటుగా ఉండడానికి నాగిరెడ్డి మద్రాసులో హనుమంతుడి భారీ కటౌట్లు పెట్టించి వినూత్న రీతిలో ప్రచారం చేయించాడు. ఆ పబ్లిసిటీ చిత్ర విజయానికి బాగా తోడ్పడింది. దాంతో కె.వి.రెడ్డి ఆయనకు 500 రూపాయలు బహుమతిగా ఇచ్చాడు. ఆ మొత్తంతో నాగిరెడ్డి ఒక ఆస్టిన్ కారు కొన్నాడు.ర్వాత 1950లో నిర్మాతగా మారి చక్రపాణితో కలిసి విజయా ప్రొడక్షన్స్ స్థాపించాడు. ఉన్నతమైన ప్రమాణాలతో పండితపామర జనరంజకంగా సినిమాలు తీసిన విజయా సంస్థ తెలుగు సినిమా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయాన్ని సృష్టించింది. 1950లో వచ్చిన షావుకారుతో మొదలైన ప్రస్థానం 1962లో వచ్చిన గుండమ్మ కథ వరకు ఉచ్ఛస్థితిలో కొనసాగింది. అర్జునుడి పతాకంపై జెండాపై కపిరాజు (హనుమంతుడు) బొమ్మ ఉంటుంది. అర్జునుడి ఆ పతాకమే విజయా వారి లోగోలోనూ ఉంటుంది. లోగోలో "క్రియా సిద్ధి స్సత్వే భవతి" అనే ఆర్యోక్తి ఉంటుంది. విజయా ప్రొడక్షన్స్ వారి మొదటి సినిమా ఎల్వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన "షావుకారు" (1950). ఇది తెలుగులో మొట్ట మొదటి అభ్యుదయ చిత్రంగా, తెలుగు సినిమాకు పునాదిరాయిగా కీర్తి అందుకొంది. ఈ సినిమా అనుకు న్నంతగా విజయవంతం కాక పోవడంతో తర్వాతి ప్రయత్నంగా కె.వి.రెడ్డి దర్శకత్వంలో పాతాళ భైరవి తీశారు. 1951లో వచ్చిన "పాతాళభైరవి", సినిమాను జనం విరగబడి చూశారు.

# గురుకులాలల బాట పట్టిన బిఆర్ఎస్వి

**కాసిపేట గురుకుల ముందు ఆందోళన.**
**మీ ఇంట్లో ఇలానే తింటారా అని ప్రశ్నించిన నాయకులు**



బెల్లంపల్లి, డిసెంబర్1 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల్లో జరుగుతున్న అనేక సంఘటనలు దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం బిఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో గురుకులాల బాట పట్టారు. బెల్లంపల్లి పట్టణంలో కాసిపేట గురుకులను బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ ల ఆధ్వర్యంలో సందర్శించగా, ప్రిన్సిపల్, సిబ్బంది, అడ్డుకొనడంతో గురుకుల ముందు టిఆర్ఎస్వి నాయకులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకొని తాళ్లగురిజాల ఎస్సై రమేష్ అక్కడకు చేరుకొని విద్యార్థులకు పాఠశాలలోనికి వెళ్లడానికి ఎలాంటి అనుమతులు లేవని చెప్పినప్పటికీ, చూపించుకోకుండా ఆందోళన చేపట్టడంతో, ప్రిన్సిపల్ కలగజేసుకొని కొందరిని మాత్రమే లోపలికి తీసుకువెళ్లారు. దీంతో బిఆర్ఎస్వి నాయకులు పాఠశాలలో ఉన్నటువంటి వసతులను పరిశీలించి, వండిన వంటలను పరిశీలించడం జరిగింది. పప్పులో పూర్తిగా నీళ్లు ఉన్నాయని మీ ఇంటిలో ఇలానే తింటారా అని, వంట మనుషులను ప్రశ్నించారు. పాఠశాలలో ఉన్న సరుకులను కూరగాయలను పరిశీలించి. అనంతరం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులను మీ పిల్లలకు వస్తువులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు తామర, జ్వరం లాంటివి ఉన్నాయని, మమ్మల్ని పిల్లల్ని చూడనివ్వడం లేదని, పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తే సరైన వైద్యం అందడం లేదంటూ విద్యార్థి నాయకులకు తల్లిదండ్రులు చెప్పుకోవడం జరిగింది. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా గురుకులాన్ని సందర్శించడం జరిగిందని గత విఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా , పిల్లలకు నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 11 నెలల్లో గురుకులాల్లో అనేక ఆత్మహత్యలు, ఆహార వికటించి విద్యార్థుల మరణాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. వెంటనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్య, అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు చైతన్య, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనాథ్,పట్టణ అధ్యక్షులు అరుణ్,నాయకులు అఖిల్,అశోక్,సాయి కిరణ్ ,శివ,పవన్ గణేష్ బిఆర్ఎస్వి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తో అన్ని వర్గాలకు న్యాయం



పెద్దపల్లి జిల్లా డిసెంబర్,1, (వుదయం) ప్రతినిధిబీ కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి, కోర్టు ద్వారా వాటిని నిలిపివేయడం ద్వారా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసినట్టు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నర్సింగ్ ఆఫీసర్లు, పోలీసులు, గ్రూప్ ఫోర్త్ తదితర ఉద్యోగాల నియామకాలకు ప్రవేశపెట్టిన చర్యలు నిరుద్యోగులకు కొత్త ఆశలు నింపాయని తెలిపారు. ఒకే ఏడాది లో 60 వేల మందికి ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. రైతులకు రుణమాఫీతో పాటు పంట గిట్టుబాటు ధర, క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించడం వల్ల రైతన్నలు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మెచ్చుకున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ రైతుల పక్షంలో నిలుస్తున్నారని అభినందించారు. ఈనెల 4న పెద్దపెల్లి లో జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభలో గ్రూప్ ఫోర్త్ ఉద్యోగాలకు ఎంపికైన 9,000 మందికి నియామక పత్రాలు అందించనున్నారని, మండలంలో నుంచి 6,000 మంది సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాజ నవీన సదయ్య, లంక సదయ్య, సుబ్బనిరాజమల్లు, ఎండి మునీర్, గోలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 2కె రన్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్**



వరంగల్ వెస్ట్, డిసెంబర్ 1 (వుదయం విలేఖరి):సీఎం కప్ పోటీల్లో అధిక పతకాలు సాధించి జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మొదటి రోజు డిసెంబరు ఒకటో తేదీన వరంగల్లోని కాశీబుగ్గ జంక్షన్ నుండి ఓ సిటి స్టేడియం వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. కాశిబుగ్గ జంక్షన్ నుండి ఓసిటి మైదానం వరకు సాగిన 2కె రన్ ర్యాలీలో కలెక్టర్, జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. వరంగల్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇటీవల ప్యారాలింపిక్స్ గేమ్స్ లో మన జిల్లాకు చెందిన జివాంజి దీప్తి అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించారని గుర్తు చేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వెంకన్న, సెక్రటరీ రఘువీర్, ధనరాజ్, కోచ్ లు, పిఈటీలు, క్రీడాకారులు, టీఎస్ ఎస్ కళాకారులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి కొనుగోలు కేంద్రాలలో 300 గ్రాముల అదనపు తూకాలను అరికట్టాలి

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ ) బృందం**




కొత్తగూడ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి ):జిసిసి కొనుగోలు కేంద్రాలలో 300 గ్రాముల అదనపు తూకాలను అరికట్టాల (ఏ ఐ కే ఎం ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్. అన్నారు. ఆదివారం వరి ధాన్యం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం చెప్పిన లెక్కల కంటే అదనంగా 250 గ్రాములు ఎక్కువ కాంట పెట్టడాన్ని వెంటనే ఆపాలన్నారు. కొనుగోలు కేంద్రాలవద్ద పెట్టిన బ్యానర్లపై ఎన్ని కేజీలు కాంట వెయ్యాలి అనేది నిర్దిష్టంగా రాయాలి కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలిధాన్యం ఆరబెట్టడానికి ధాన్యం పోసుకోవడానికి సరిపడ స్థలం లను ఎంచుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. కాంటాలు అయిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలి, లారీలను అందుబాటులో ఉంచాలి, సన్నధాన్యానికే కాకుండా దొడ్డు రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలి ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి బోనస్ డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు యాదగిరి యుగంధర్, వెంకన్న, రాజమల్లు, శ్రీశైలం, రాయుడు,దేవక్క,లక్ష్మయ్య,ధనలక్ష్మి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత



కొత్తగూడ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి ):- అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజ్ ఆపిసర్, సెక్షన్ ఆపిసర్ కరుణ, రాజేష్ లు అన్నారు. డీ ఎఫ్ ఓ ,ఎఫ్ డీ ఓ, ఎఫ్ ఆర్ ఓ లా ఆదేశానుసారం ఆదివారం మండలం లోని చెరువు ముందు తండా, బోత్తావని గూడెం, రంగప్ప గూడెం గ్రామలల్లో అటవీ, వన్యాప్రాణుల సంరక్షణ లతో పాటు అటవీలో నిప్పు నియంత్రణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కరుణ, ఎఫ్ఎస్ఓ రాజేష్ లు మాట్లాడుతూ అటవీ జీవనంలో భాగం కాబట్టి కాపాడుకోవాల్సిన బాధ్యతను అందరు తీసుకోవాలని కోరారు. భావితరాలకు భవిష్యత్ అందించడానికి అటవీ సంపద ఎంతో దొహదం చేస్తాయని తెలిపారు. మానవాళికి మూలం అయినా అటవీనీ నిప్పు కు అహుతి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిట్ ఆఫిసర్లు రాకేష్, నరేష్, రాద, రమేష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద గోకుల గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1,(వుదయం ప్రతినిధి ),కొంపల్లి మున్సిపాలిటీ పరిధి అపర్ణ ఫార్మ్ గ్రో నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆనంద గోకుల గోశాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోవులను పూజించడం సర్వ శ్రేష్ఠోదాయకమని అన్నారు. గోవులను పూజించడం ద్వారా సర్వ దేవతా అనుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్ జందా కుమార్, కొంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, గోశాల నిర్వహకులు రవి కిరణ్, డాక్టర్ బొమ్మకంటి సౌమ్య, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు అన్నదానం...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1,(వుదయం ప్రతినిధి ),అయ్యప్ప మాలదారుల దీక్షకాలంలో తోటి స్వాములకు ఇంటివద్ద మధ్యాహ్నం బిక్ష ఏర్పాటుచేసినట్లయితే సాక్షాత్తు ఆ అయ్యప్ప స్వామికి నైవేద్యం పెట్టినట్లు అనే భావనతో స్వాములు తమకు తోచినంత మందికి ఇళ్ల వద్ద బిక్ష ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆదివారం ప్రగతినగర్ కు చెందిన సాగర్ రెడ్డి స్వామి గృహంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో చిన్నారి చేతుల మీదుగా స్వామివారికి నైవేద్యం తీసుకు వచ్చే దృశ్యం అందరిని అబ్బురుపరిచింది. అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం, తాంబూలం అందించి స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గోపీ, కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ లోని మగ్దుమ్ నగర్ శివ సీతా రామాంజనేయ దేవస్థానంలో కార్పొరేటర్ జగన్, శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి హెూమము సత్యనారాయణ వ్రతంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికీ అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఆధ్యాత్మిక సేవలో కొనసాగడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జైహింద్, రఘు, స్థానిక నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప పడి పూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1,(వుదయం ప్రతినిధి ),పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేసారు. కౌన్సిలర్ సాయి యాదవ్ స్వామి వారి పీఠం బృందం స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందించారు.

## ఇన్స్పైర్ మనక్ పోటీల్లో మాదారం 3 విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక



బెల్లంపల్లి, డిసెంబర్01 (వుదయం ప్రతినిధి) గత రెండు రోజులుగా మంచిర్యాల పట్టణంలో ని ట్రీనిటి హై స్కూల్లో జరుగుతున్న ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిషన్లో జిల్లాస్థాయి లో జరిగిన 149 ప్రాజెక్టులలో ఎంపీ యుపిఎస్ మాదారం త్రీ చెందిన చందనాల అజయ్ కుమార్ (8వ తరగతి) విద్యార్థి చేసినటువంటి ప్రాజెక్టు నేమో ఉమెన్స్ సేఫ్టీ రబ్బర్ బ్యాండ్ రాష్ట్రస్థాయికి సెలక్ట్ కావడం జరిగిందని తాండూర్ మండల ఏం ఈ ఓ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గైడ్ టీచర్ ఐ విద్యాసాగర్ ఎస్ఏ ఫిజికల్ సైన్స్ ఎంపీ యుపిఎస్ మాదారం 3, టీచర్ విభాగంలో గంప శ్రీనివాస్ ఎంపీ యుపిఎస్ కాసిపేట రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యారని పేర్కొన్నారు. ఇరువురు చేసినటువంటి ప్రాజెక్టు ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఈపి కి సంబంధించిన మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శించడం జరిగిందని డీఈఓ యాదయ్య, తాండూర్ మండల్ విద్యాధికారి మల్లేశం అభినందనలు తెలియజేయజేశారు.

## సింహ గర్జనకు బయలుదేరి వెళ్లిన మాలల సంఘం నేతలు

**జెండా ఊపి ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**



బెల్లంపల్లి, డిసెంబరు1 (వుదయం ప్రతినిధి ) సికింద్రాబాద్ లో ఆదివారం జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభకు తాండూర్ మండలం నుండి మాలలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వీరికి కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ జెడ్పిటిసి సాలిగామ బాణయ్య, గడ్డం బ్రదర్స్ వీరాభిమాని తాళ్లపల్లి శంకర్ గౌడ్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు.

ఎస్సి వర్గీకరణకు అన్యాయం జరుగుతుందని. వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని మాలల సంఘం నాయకులు మాస వెంకటస్వామి అన్నారు. నాయకులు ముదం రఘు, మహిళలు తదితరులు తరలివెళ్లారు.

## పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 3న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్ 3,న తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలు పెద్దపల్లి ఆర్డిఓ కార్యాలయం సమీపంలోని అరవింద స్కూల్లో నిర్వహించనున్నారు.

**పోటీల విభాగాలు:**

1. 6-7 తరగతులు: ఆరవ అధ్యాయం (ఆత్మసయంయోగం) నుంచి 47 శ్లోకాలు.

2. 8-9 తరగతులు: అదే అధ్యాయం నుంచి శ్లోకాలు. 3. 18 సంవత్సరాలు పైబడిన వారు: భగవద్గీతలోని 700 శ్లోకాలు ఆధారంగా.

**బహుమతులు:**

పోటీల్లో విజేతలకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేస్తారు. రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొనే అవకాశం కూడా కల్పిస్తారు.

**వివరాల కోసం:**

అభ్యర్థులు మరిన్ని వివరాలకు 99120 78519 నంబర్లో సంప్రదించవచ్చు. పిల్లలు, పెద్దలు అందరూ ఈ పోటీల్లో పాల్గొని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## స్వరాష్ట్ర సాధన లో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సంస్మరణ సభ"



వరంగల్ వెస్ట్, డిసెంబర్ 1 (వుదయం విలేఖరి):పుట్టకొక్కుల కృష్ణయ్య ( అలియాస్ పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ) 15వ వర్ధంతి సంస్మరణ సభ కిలా వరంగల్ పడమరకోట ముదిరాజ్ భవన్ లో. ముదిరాజ్ కుల పెద్దల ఆధ్వర్యంలో.. వర్ధంతి సంస్కరణ సభ ను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్ల,శాలువాలు పంపిణీ కుల పెద్దలచే పంచడం జరిగింది. కార్యక్రమంలో కుల పెద్దలు బోళ్ల పెద్ద సారంగపాణి, గీకురు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ఉమ్మడి కొత్తగూడ మండల ప్రజల చిరకాల కోరిక

**పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఉమ్మడి కొత్తగూడ మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం ఆనందదాయకం**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య**



కొత్తగూడ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి ): ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ గంగారం మండలాల ప్రజల చిరకాల కోరిక 30 పడకల ఆసుపత్రి కళ నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వంలో ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగూడ గంగారం మండలాల్లో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగానే 30 పడకల ఆసుపత్రి కల నేడు నెరవేరిందని,ఈ యొక్క 30 పడకల ఆసుపత్రి కళ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క చిరకాల కోరికని ఈ ఒక రెండు మండలాల ప్రజల చిరకాల కోరికని భవన నిర్మాణం కు గాను 13.5 కోట్ల రూపాయల పరిపాలన మంజూరు ని ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ రెండు మండలాలకు సంబంధించి స్థితిగతులు కూడా తెలుసునని ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టాలో మంత్రి వర్యులు సీతక్క కు అణువణువూన తెలుసునని అన్నారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి ఫారెస్ట్ అధికారులు కూడా సహకరించాలని గ్రామాల్లో రోడ్లు వేయడం వల్ల అభివృద్ధి అవుతుందని కావున అధికారులు సహకరించాలని కోరారు. ఇప్పటికే అనేక రోడ్లు సాంక్షన్ కావడం జరిగిందని ఇంకా త్వరలో అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అన్నారు. అర్హులైన పేదలందరికి కచ్చితంగా ఇందిరమ్మా ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. అనంతరం కొత్తగూడ మండల కేంద్రంలో 13.5 కోట్లతో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడాన్ని హర్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు పాలభిషేకం చేశారు. మంత్రివర్యులు సీతక్క కృషితో 30 పడకల ఆసుపత్రి కళ నెరవేరడంతో ఉమ్మడి మండల ప్రజలు సీతకు రుణపడి ఉంటారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు వద్ద సారయ్య జాడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మండల సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మాజీ సర్పంచులు సహకార సంఘ చైర్మన్, మాజీ చైర్మన్లు సింగిల్ విండో డైరెక్టర్లు యువజన నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పునరుత్పాదక వనరులే శక్తి వనరులు.

## మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ.



కొత్తగూడ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి ):ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మొదటి రోజు మండల విద్యా శాఖ కొత్తగూడ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో'పునరుద్దరించబడిన శక్తి వనరులు' అంశంపై వ్యాస రచన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ ముఖ్య అతిది గా హాజరై మాట్లాడుతూ భూమిపై సకల ప్రాణులకు జీవనాధారమైన పునరుత్పాదక శక్తి వనరులను కాపాడుకోనట్లయితే భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుందని అలాగే ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే విజయోత్సవాల సందర్భంగా హాజరైనవిద్యార్థులకు,నిర్వాహకులకు , ఉపాధ్యాయులు, సీ ఆర్పీలకు స్వీట్లు పంపిణీ చేయడంజరిగింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని అక్షయ జడ్.పి.హెచ్.ఎస్ పొగుళ్లపల్లి, ద్వితీయ బహుమతి ని మధుప్రియ టి టి డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ కొత్తగూడ, తృతీయ బహుమతి ని .రితిక జడ్పిహెచ్ఎస్ ఎదుల్లపల్లిలు కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్నవారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తులపెల్లి ప్రధానోపాధ్యాయులు సరియా, సుధాకర్, కృష్ణ మోహన్, దశరధం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన సభకు బయలుదేరిన ఉద్యోగులు



నాగర్ కర్నూల్, డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన మాలల సింహ గర్జన సభకు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం నుంచి మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోన గోవర్ధన్ జెండా ఊపి హలో మాల చలో హైదరాబాద్ బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ జిల్లా కన్వీనర్ లెక్చరర్ కందూరి కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామా రమేష్, కోశాధికారి ప్రభాకర్, సభ్యులు కురుమయ్య, చెన్నయ్య, బాలరాజు, శేషగిరి, శేఖర్, డాక్టర్ శంకరయ్య, సంకిరాజు, టి నాగయ్య, రామకృష్ణ శివకుమార్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

**-కోర్టు తీర్పు సాకుతో కాలయాపన చేయొద్దు**

**-రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**-విజయవంతంగా సికింద్రాబాద్ జర్నలిస్టుల సమావేశం**





హైదరాబాద్ వుదయం ప్రతినిధి డిసెంబర్ 01.జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను సాకుగా చూపి గత ప్రభుత్వం లాగా అన్యాయం చేయొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సికింద్రాబాద్ నామాలగుండు సమీపంలోని బీఎన్ ఆర్ గార్డెన్స్ లో సికింద్రాబాద్ నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం, హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, జీహెచ్ ఎంసీ పరిధిలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు స్థలం కేటాయింపులు చేయొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అత్యంత బాధాకరమని, జర్నలిస్టులను ఉన్నత వర్గాలతో పోల్చడం సరైంది కాదని అన్నారు.జర్నలిస్టుల సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య ప్రధానమైందని, గత ప్రభుత్వం కోర్టు కేసు సాకుతో పదేండ్లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకుండా కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ ఎంసీ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ త్వరలో కార్యాచరణ చేపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల ఈ సంఘంలో సభ్యత్వ తీసుకుని సమస్యల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మాత్రమే జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని,

కుల మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఒక్కటే అన్న నినాదంతో హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టులంతా సమిష్టిగా సంఘంలో సభ్యులుగా చేరి సమస్యలపై జరగబోయే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు, హెచ్ యూజే నాయకుడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఈ.చంద్రశేఖర్, రాజశేఖర్, హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులు వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి




నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతన 26000 అమలు చేయాలని లేబర్ కోడలు రద్దు చేసేవరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చి కార్మిక వర్గాన్ని విచ్చిన్నం చేసే కుట్రలు చేస్తుందని దీన్ని తిప్పుకొట్టడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆమె సందర్భంగా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 1988 చికాగో అమరవీరుల పోరాట రక్తంతో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 గంటల పని దినాన్ని అమలు చేయడం కోసం పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ కార్మికుల మాత్రం కనీస వేతనాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆమె అన్నారు. దేశానికి సంపద సృష్టికర్తలు పెట్టుబడుదారులని చెప్పడం పెట్టుబడిదారుల పట్ల మోడీ కున్న ప్రేమ ఎంతో అర్థం చేసుకోవచ్చని ఆమెఅన్నారు. కానీ ఈ దేశానికి సంపద సృష్టికర్తలు కార్మిక వర్గమని ఆ కార్మిక వర్గంతో దేశ అభివృద్ధి చెందుతుందని అలాంటి కార్మిక వర్గాన్ని తక్కువ చేసి మాట్లాడటం సరైన చర్య కాదని ఆమె అన్నారు. దేశంలో రోజువారి కనీస వేతనం 175 రూపాయలుగా నిర్ణయించడం కార్మిక వర్గం శక్తిని దోచుకోవడమేననిఆమె అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మధ్యాహ్న భోజనం తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారనిఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు లు వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆమె సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు ఈశ్వర్ సహాయ కార్యదర్శులు పొదిల రామయ్య మల్లేష్ దశరథం కోశాధికారి కొంపల్లి అశోక్ గ్రామపంచాయతీ అయిన నాయకులు శంకర్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి శివలీల తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో దేవత వృక్షాలకు కార్తిక దీపారాధన

## భక్తులకు సామూహిక అన్న ప్రసాద వితరణ



నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)ప్రకృతిని నిత్యం ఆరాధిస్తూ, మానవాళికి నిత్యం తోడ్పాటు అవుతున్న ప్రకృతిని సంరక్షించాలని,మానవాళికి ఆరోగ్యరీత్యా ఆర్థికంగా ఉపయోగపడుతున్న వృక్షాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కార్తిక అమావాస్య రోజు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధన చేశారు. కార్తిక ఆదివారం నాడు బిజినపల్లి మండల పరిధిలోని పాలెం వ్యవసాయ క్షేత్రం ముందుగల అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నాడు దేవతా వృక్షాలకు శాస్త్రోక్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే ప్రత్యేక పూజలు చేశారని ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ తెలిపారు.దేవత వృక్షాలైన జమ్మి,బిల్వం,జిల్లేడు,రవి,వేప, మందర,తులసి,కలబంద,ఉసిరి,అరటి,గన్నేరు,గరక , తమలపత్ర దేవత మొక్కలకు,వృక్షాలకు ప్రత్యేక పూజలు చేశారు.బిల్వ వృక్షం కింద పరమశివునికి అభిషేక అర్చనలు చేశారు.అనంతరం పాల్గొన్న భక్తులకు సామూహిక అన్నప్రసాద పంపిణీ కుమ్మెర గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి పద్మమ్మ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు లక్ష్మణ్,ఆలయ కమిటీ సభ్యులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు పండుగ విజయవంతం పట్ల మంత్రి తుమ్మల కు పీసీసీ చీఫ్ , అభినందనలు.



దమ్మపేట డిసెంబర్01(వుదయం ప్రతినిధి): తుమ్మల నివాసానికి వెళ్లి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపిన పిసిసి చీఫ్, మహేష్ కుమార్ గౌడ్.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ లో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఏర్పాట్లు పరిశీలిస్తూ స్టాల్స్ ఏర్పాటు తో పాటు రైతాంగం కు ఆదునిక సాగు పద్ధతులు యాంత్రీకరణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని,బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పై రైతు భరోసా పై యావత్ తెలంగాణ కు స్పష్టత ఇచ్చారని ,రేవంత్ పాలనలో రైతు రాజ్యం గా మారిందని ఇలాంటి తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి గా తుమ్మల నాగేశ్వరరావు లాంటి రైతు బిడ్డ ఆదర్శ రైతు ఉండటం ఎంతో సంతోషంగా ఉందని

మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు......తన నివాసానికి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి తుమ్మల శాలువా కప్పి స్వాగతం పలికారు.ఇరువురు నేతలు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

# శనేశ్వర స్వామికి కార్తీక అమావాస్య ప్రత్యేక తిల,తైలా అభిషేక పూజలు....

**పరమశివునికి కార్తిక రుద్రఅభిషేకలు,అర్చనపూజలు**





నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో కార్తీక మాసం అమావాస్య ఆదివారం అనురాధ నక్షత్రంలో శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.

ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఆదివారం నాడు వివిధ జిల్లాలు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు,భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు. కార్తీకమాసములో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు.భక్తుల శనిగ్రహ జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీసభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కాజా నాజిమ్ అలీ అప్సర్**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కాజా నాజిం అలీ అప్సర్ అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచిందని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించే హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో ఏ సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించుకునేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల3న అసిపె దీర్ఘకావ్యం ఆవిష్కరణ



నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) ఈ నెల3 న మంగళవారం మద్యాహం రెండుగంటలకు రవింద్రభారతి హైదరాబాద్ లో వనపట్ల సుబ్బయ్య రచించిన అసిపె దీర్ఘ కావ్యం ఆవిష్కరణ సభ జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి పి.వహీద్ ఖాన్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు అతిథులుగా ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటి వెంకన్న, సాహిత్య విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య, మాజీ అధ్యక్షులు తెలంగాణసాహిత్య అకాడమీ జూలూరు గౌరీ శంకర్,హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకూబ్ కవి విమర్శకులు సీతారాం,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.రఘు, చరిత్ర పరిశోధకులు విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్,కోట్ల వెంకటేశ్వరరెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ ఈ కార్యక్రమానికి కవులు కళాకారులు విద్యార్థులు హాజరై సభను విజయవంతం చేయాలని కల్వకోలు మద్దిలేటి ఎదిరేపల్లి కాశన్న తదితరులు తెలిపారు

## హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు





సంగారెడ్డి జిల్లా / జహీరాబాద్, డిసెంబర్01(వుదయం ప్రతినిధి): ఝరసంఘం మండల పరిధిలోని ప్యారవరం గ్రామంలో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో యంపి సురేష్ కుమార్ షేట్కర్, జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు లతో కలిసి శిలాఫలకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో స్పూర్తి మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్, జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు





సంగారెడ్డి జిల్లా / జహీరాబాద్, డిసెంబర్01(వుదయం ప్రతినిధి): ప్రజా పాలన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యాధికారి బస్వారాజ్ అధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ శాంతినగర్ నందు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కె. శివరాజు, మండల విద్యాధికారి బస్వారాజ్ ప్రతేక అతిథులుగా బాల గోపాల్, జి. హెచ్.ఎం. శేఖపూర్, ఎస్. అశోక కుమార్ రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాధికారి రేగోడ్, పాఠశాల ఉపాధ్యాయులు జి. చంద్ర శేఖర్, బి. బీరయ్య, అబ్దుల్ నసీం, ఎండీ. ఇర్ఫాన్ అహ్మద్, కరణ్ లు పాల్గొన్నారు. వ్యాస రచన పోటీలో భాగంగా ఆంగ్ల మాద్యమంలో ప్రథమ బహూమతిని 10వ తరరగతికు చెందిన కుమారి బి. శిరీషా, ద్వితీయ బహుమతిని 10వ తరరగతికు చెందిన మహాలక్ష్మి, తృతీయ బహుమతిని 9వ తరగతికు చెందిన వెంకటేష్ గెలుచుకొన్నారు. అదేవిదంగా ఉర్దూ మాద్యమంలో ప్రథమ బహూమతిని 10వ తరరగతికు చెందిన అఫ్షా అంజూమ్, ద్వితీయ బహుమతిని 10వ తరరగతికు చెందిన నుస్రత్ బేగం, తృతీయ బహుమతిని 10వ తరగతికు ఎండీ. ఫురా?న్ గెలుచుకొన్నారు. అనంతరం మండల విద్యాధికారి బస్వారాజ్ మాట్లాడుతూ కష్టపడి చదువుకొని భవిషత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడి సమాజ సేవ చేయాలనీ విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కె.శివరాజు, మండల విద్యాధికారి బస్వారాజ్ ప్రతేక అతిథులుగా బాల గోపాల్, జి.హెచ్.ఎం. శేఖపూర్, ఎస్. అశోక కుమార్ రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాధికారి, రేగోడ్, పాఠశాల ఉపాధ్యాయులు, జి. చంద్ర శేఖర్, బి. బీరయ్య, అబ్దుల్ నసీం, ఎండీ. ఇర్ఫాన్ అహ్మద్, కరణ్ లు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 108 %ూ% ఇంటర్నేషనల్ వాసవి క్లబ్,వనితా క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్లు, గవర్నర్ విడుదొడ్డి రాధాకృష్ణ ఆధ్వర్యంలో2025 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నుకొనడం జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నాగర్ కర్నూల్ 2025 సంవత్సరానికి అధ్యక్షునిగా అర్థం సాయి కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా గుంత శేఖర్ కోశాధికారిగా మిడిదొడ్డి దయానంద్, వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలిగా అర్ధం లలిత,కార్యదర్శిగా గుంత లక్ష్మి,కోశాధికారిగా మిడిదొడ్డి నాగచంద్రిక ,మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు

## కార్మికుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం: ఐ.ఎన్.టి.యు.సి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబరు 01 (వుదయం ప్రతినిధి)కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐ.ఎన్.టియు.సి యూనియన్ కృషి చేస్తుంది అని తెలియజేస్తూ కార్మికుల అనుమతి మేరకే ఐఎన్టీయూసీ యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టామని , కల్లబొల్లి మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచినటువంటి ఏ.ఐ.టీ.యూ.సీ యూనియన్ ఇప్పటికైనా కార్మికుల పక్షాన ఉండాలని
, కార్మికుల కోసం పనిచేయాలని కార్మికుల పక్షాన పని చేసేటటువంటి ఐఎన్టీయూసీ యూనియన్ పై విమర్శలు మానుకొని కార్మికుల కోసం , కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేశారు. ఇటీవల జరిగినటువంటి కార్పొరేట్ స్ట్రక్చర్ మీటింగ్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఏ ఒక్క హక్కును కూడా పూర్తిస్థాయిలో యాజమాన్యాన్ని ఒప్పించకపోవడంపై కార్మిక వర్గం అసహనం వ్యక్తం చేస్తున్నారు అని తెలియజేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చినటువంటి ఏఐటియుసి యూనియన్ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్నటువంటి సొంత ఇంటి కల , మారు పేర్ల గాని , సూటబుల్ జాబ్ , ఓవర్ మెన్స్ , సూపర్వైజర్ స్టాఫ్ , ఈపి ఆపరేటర్స్ , వివిధ డిపార్ట్మెంట్లో పని చేసేటటువంటి ఉద్యోగుల క్యాడర్ స్కీమ్ వంటి వలు అంశాలపై ఎలాంటి స్పష్టత లేకపోవడంపై కార్మికులు అయోమయంలో ఉన్న పరిస్థితి నెలకొంది. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు సంబంధించినటువంటి అనేక హక్కుల సాధనలో , కార్మికుల సంక్షేమం విషయంలో, నూతన హక్కుల విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాగర్ కర్నూల్ డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యా నిలయంలో 2001-2002 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహం మధ్య సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, బాగ్యలక్ష్మి, కళావతి, చారి, రవిశంకర్, రవి, రాఘవేందర్, రామకృష్ణ, లింగమయ్య, శ్రీకాంత్, నరోత్తం రెడ్డి, పీఈటీ సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి పశువుల పెంపకానికి చేయూత..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్...

భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి)పాడి పశువుల పెంపకానికి మరింత చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయల జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం అనేది కొంచెం కష్టమైన పని అయినప్పటికీ దాని ద్వారా లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఒకప్పుడు పాడి రైతులు పశువులను పెంచాలంటే తెల్లవారుజామున నుంచే మేత వేయటం పాలు పితకడం వంటి చాకిరీ ఉండేదని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ మంది పాడి రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రభుత్వ పరంగా పాడి రైతులకు ఎన్నో రకాల ప్రోత్సాహాలను అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లకు, మేత పెంపకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. కొంత అవగాహన రాహిత్యంతో రైతులు వీటిని సద్వినియొగం చేసుకోలేక పోతున్నారని అన్నారు. ఏదైనా మనం సాధించాలంటే అది సొంత ఊరిలోనే సాధించేలా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో స్థలాలు, గోపాల మిత్రులు అందుబాటులో ఉంటే అక్కడ పశువైద్యశాల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాడి రైతులకు అనేక సబ్సిడీ పథకాలను ప్రభుత్వం వర్తింపు చేస్తుందని అన్నారు. జిల్లాలో పాడి సంపదను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెప్పారు. పాడి రైతులు పశువులకు సంక్రమించే వివిధ రకాల జబ్బుల విషయంలో వెంటనే పసికట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్సలందించాలని చెప్పారు. పాడి పశువులకు ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో వాటిని మరింత విస్తరింపజేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పశు వైద్య శిబిరాల నిర్వహణతో మరింత అవగాహన కలుగుతుందని వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులు ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలోఅసోసియేట్ డీన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.పురేందర్, పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ కిషోర్, సహాయ సంచాలకులు సత్యప్రసాద్, రవీంద్రనాథ్ ఠాగూర్, యూనివర్సిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కాసిపేట డిసెంబర్ 1 (వుదయం విలేకరి) మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కాసిపేట లో 2001-02 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు

## జన్మదిన సందర్భంగా వంద దుప్పట్లు పంపిణీ



కాసిపేట డిసెంబర్ 1 (వుదయం విలేకరి)మండల కేంద్రంలోని ముత్యం పల్లి కి చెందిన మంద ఐలయ్య అపర్ణ ల కూతురు ఐషాని పుట్టినరోజు సందర్భంగా చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గట్రా పల్లి గ్రామపంచాయతీ ప్రజలకు 100 బ్లాంకెట్ పండ్లు పంపిణీ చేశారు కూతురు జన్మదినాన్ని పురస్కరించుకుని బ్లాంకెట్ లు పండ్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు దుప్పట్లు పంపిణీ పై గట్రాపల్లి ప్రాంత మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఐషాని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ అర్క జైతు స్థానిక మాజీ సర్పంచ్ పెంద్రం రాజు మాజీ కో ఆప్షన్ సభ్యులు సిరాజ్ ఖాన్ మెరుగు శంకర్ షారుక్ తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ సేన మామిడి గూడ గ్రామ కమిటీ ఎన్నిక



కాసిపేట డిసెంబర్ 1 (వుదయం విలేకరి) మండలంలోని మామిడిగూడ గ్రామంలో సేవాలాల్ సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుగ్లోత్ మల్లేష్ నాయక్ అధ్యక్షతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు అదేవిధంగా సేవాలాల్ సేన సంఘం లంబాడా గిరిజనుల హక్కుల సాధన కోసం ఈనెల 8 తారీకు నుండి నిర్వహించే ప్రజారగ్ జోల్ యాత్ర పై సమావేశం నిర్వహించడం జరిగింది అని అన్నారు ఈ సందర్భంగా సేవాలాల్ సేన మామిడి గూడ గ్రామ కమిటీ అధ్యక్షులుగా బానోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు గా నగావత్ మోహన్ ను ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజిమెరా తిరుపతి నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజానంద నాయక్,జిల్లా గౌరవా ఆధ్యక్షులు దరావత్ కైలాస్ నాయక్, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్ నాయక్, బాదావత్ రమేష్ నాయక్, జిల్లా కార్యవర్గ అధ్యక్షులు అజిమెరా రాజేష్ నాయక్ జిల్లా యూత్ అధ్యక్షులు భూఖ్య రమేష్ నాయక్, భీమారం మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ లంబాడి తండ కె గ్రామ అధ్యక్షులు రాజు నాయక్ జిల్లా యూత్ కార్యదర్శి నాగేష్ మరియు సేవాలాల్ సేన సైనికులు సోమగూడెం కె గ్రామ నాయక్ శ్రీనివాస్ నాయక్ గూగులోత్ భీమ నాయక్ అజ్మీర దేవ్ సింగ్ తిరుమల్ నాయక్ బానోత్ రవి పాల్గొన్నారు

## ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం...

### సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం

### 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్..




భద్రాద్రి కొత్తగూడెం డిసెంబరు 01 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. ఆటలను ఏదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు,యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు .ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు.. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా
# కొనసాగుతున్న సమగ్ర సర్వే

- ప్రజాప్రతినిధుల ఇండ్లలోనూ సమగ్ర సర్వే
- ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం
- జిల్లా కలెక్టర్ సర్వే పై ప్రతి రోజూ పర్యవేక్షణ
- ఇప్పటివరకు 3,34,227 కుటుంబాల్లో పూర్తయిన సర్వే
- కరీంనగర్ కార్పొరేషన్, పట్టణ ప్రాంతాల్లో 1,21,320 కుటుంబాలు,గ్రామీణ ప్రాంతాల్లో
- రెండు లక్షల 12,957 కుటుంబాలలో పూర్తి అయిన సర్వే సర్వే వివరాలను వెల్లడించిన
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్


కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నివాసంలో సర్వే చేస్తున్నసిబ్బంది


రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి నివాసంలో సర్వే చేస్తున్న సిబ్బంది


ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో సర్వే చేస్తున్న సిబ్బంది

కరీంనగర్ డిసెంబర్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర, సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న దని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయము తో సమగ్ర సర్వే విజయవంతంగా కొనసాగేందుకు సంపూర్ణ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల ఇండ్లల్లోనూ సమగ్ర సర్వే చేపట్టామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతి రోజు ఈ సర్వే పై పర్యవేక్షస్తున్నారని తెలిపారు.మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. దాదాపు ఇరవై రోజులకు పైగా అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రతిపదికన ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని, ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని, అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 2864 మంది ఎన్యుమరేటర్లు అన్ని శాఖల అధికారులు,

సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,34,227 కుటుంబాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇప్పటివరకు కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కొత్తపల్లి, హుజురాబాద్ చొప్పదండి, జమ్మికుంట పట్టణాల్లో 1,21,320 కుటుంబాల్లో సర్వే చేశారని తెలిపారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాల్లో 15 మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో 2,12,957 కుటుంబాల్లో సర్వే పూర్తి అయిందని వెల్లడించారు. ఈ సర్వేలో 287 పర్యవేక్షకులు, 20 మంది స్పెషల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియ లో పాల్గొంటున్నారని తెలిపారు.గ్రామాలు, వార్డుల్లో సేకరించిన


జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ నివాసలలో సర్వే చేసిన సిబ్బంది

సర్వే వివరాలను నమోదు చేసేందుకు మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వేకు సంబంధించిన వివరాలన్నీ నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన సిబ్బందిని సైతం ఆన్లైన్ ప్రక్రియ లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు.సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను పారదర్శకత తోపాటు గోప్యతతో నమోదు చేస్తున్నామని అన్నారు .జిల్లా యంత్రాంగం అంతా ఈ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రభుత్వానికి సర్వే నివేదిక సమర్పిస్తామని అడిషనల్ కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

# ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.!




వరంగల్, డిసెంబర్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరంగల్ వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఐఎంఏ వరంగల్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ అసురక్షిత లైంగిక సంపర్కం ద్వారా, కలుషితమైన సూదులు సిరంజిల ద్వారా, కలుషితమైన రక్తాన్ని మరొక్కరికి ఎక్కించడం ద్వారా ,హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వచ్చునని తెలిపారు. వివిధ వ్యాధుల ద్వారా మరణించే వారి గణాంకాల ప్రకారం కన్న ఎయిడ్స్ నుండి మరణించే వారి సంఖ్య చాలా తక్కువ అని తెలిపినారు .ప్రజలలో వైద్య ఆరోగ్యశాఖ, ఎన్జీవోలు కీలకమైన సేవలందిస్తున్నాయని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని తెలిపినారు. ప్రజలు స్వచ్ఛందంగా ఎయిడ్స్ పై మాట్లాడుకుని అవగాహన కలిగి ఉండాలని కోరినారు. ప్రజలలో చైతన్యము వచ్చితే ఈ ఎయిడ్స్ దినమును జరుపుకోవాలని అవసరం లేకుండా ఉండాలని ఆకాంక్షించినారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ఎయిడ్స్ సేవలపై ప్రగతి నివేదిక వివరించినారు. ఈ సంవత్సరం" కలెక్టివ్ యాక్షన్ సస్టీన్, ఎక్సెలరేట్ హెచ్ఐవి ప్రోగ్రెస్'' నినాదమును తెలుపుతూ జిల్లాలో ఐసిటిసి కేంద్రాలు మూడు, తల్లి నుండి హెచ్ఐవి పిల్లలకు సోకకుండా చేసే కేంద్రము ఒకటి ,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎయిడ్స్ పై అవగాహన నిర్ధారణ చేయబడునని తెలిపారు. ఏఆర్టీ కేంద్రం, లింకు ఎఆర్టి కేంద్రాలు, సపోర్ట్ కేంద్రాలు ద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. రక్తనిధి కేంద్రాలు మూడు పనిచేస్తున్నాయని 2023 24 సంవత్సరములలో 31 688వ్యక్తులకు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయగా 493 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగినది ,13022మందికి గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయగా ఏడు మందికి హెచ్ఐవి ఉన్నట్లు నిర్ధారించడం అయినది, ఏప్రిల్ 2024 నుండి అక్టోబర్ 2024 వరకు 19900 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా 262 మందికి హెచ్ఐవి ఉన్నట్టుగా నిర్ధారించడం జరిగినది .గర్భిణీ స్త్రీలకు 11210 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం అయినది. జిల్లాలోని ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ లలో డాక్టర్ లందరికీ హెచ్ఐవి టెస్టింగ్ మరియు హెచ్ఐవి ప్రాముఖ్యత గురించి ట్రైనింగ్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ సంస్థ సహకారముతో హెచ్ఐవి పాజిటివ్ గలిగిన వ్యక్తులకు 10 కిలోల బియ్యం ఇవ్వడం జరుగుచున్నది .కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఐవి , టిబి ,బ్లడ్ డొనేషన్ పై అవగాహన నిర్వహించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగినది అని తెలిపినారు . ఈ కార్యక్రమంలో ఆహ్వానితులు ఎయిడ్స్ పై సందేశాలు ఇవ్వడం జరిగినది. కార్యక్రమానికి హాజరైన అందరూ ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయడం జరిగినది. అనంతరము ఎయిడ్స్ కార్యక్రమంలో ఉన్నతమైన సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎంజీఎం సూపరెంట్ డాక్టర్ కిషోర్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్, సింగ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ సూర్య ప్రకాష్ ,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ అన్వర్, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఎయిడ్స్ జిల్లా కోఆర్డినేటర్ మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎన్జీవోస్ సర్వోదయ శాంత రాజు, ఆర్డీఎంఎం ఈశ్వర్, మేరీ విజయ, మైగ్రేడ్స్ గోవర్ధన్, డిఆర్పి ముస్తాక్, ట్రాక్టర్స్ నవ్య , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

# శరణు ఘోష తో మారు మ్రోగిన మెట్టుగుట్ట
## ఘనంగా మెట్టుగుట్టపై పంబారట్టు



హనుమకొండ, డిసెంబర్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : శ్రీ హరిహరపుత్ర శ్రీధర్మశాస్త్ర వారి దేవాలయం లో 30వ మండల పూజ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆరట్టు పూజ శ్రీశ్రీశ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం ఘనంగా నిర్వహించారు. కాజీపేటలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం నుండి మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకురాగా ఆలయ ముఖద్వారం ద్వారం యందు ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్,ఓర్సు యాకయ్య, గొర్రె మహేష్, రాజ్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ఆలయ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలతో అయ్యప్ప స్వామి వారిని గుట్ట పైకి ఆహ్వానించారు .తదనంతరం లిపాలగుండంలో అయ్యప్ప స్వామికి పసుపు,గంధం, విభూది,పాలతో,అభిషేకం నిర్వహించి మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి,అయ్యప్ప స్వామికి క్షీరాభిషేకం చేసి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి అన్నదాన సత్రంలో అన్నదాత మాడిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 600 మంది అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఉడతల శ్రీనివాస్ శర్మ,దేవేందర్ శర్మ అభిలాష్ శర్మ, విష్ణు, ఆలయ కమిటీ పెద్దలు బుర్ర జనార్దన్ గౌడ్, పిల్లల కుమారస్వామి, బంగారు కుమార్ స్వామి సిరిపురం వెంకటయ్య పిల్లల కుమార్ స్వామి,ఆవాల పురుషోత్తం రెడ్డి,వంగల నలినీకాంత్, దేగల శ్రీధర్ పాము రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుడు బాల్ మల్లేష్ కు మరణం లేదు.!



హనుమకొండ, డిసెంబర్ 01(వుదయం జిల్లా ప్రతినిధి): దేశ విప్లవోద్యమంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న వర్గ పోరాటాలలో విద్యార్థి యువజన దశ నుండే పోరాట బాటబట్టిన అమరుడు చిరస్మరణీయుడు కామ్రేడ్ నక్క బాలు మల్లేష్ అమరవీరుల త్యాగాలను ఆశయాలను ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మరణిస్తాం మరణిస్తాం ప్రజల కొరకే మరణిస్తాం జీవిస్తాం జీవిస్తాం ప్రజల కోసమే జీవిస్తాం అంటూ నిత్యం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పార్టీ నిర్మాణం కొరకు అనుక్షణం కృషిని కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆకస్మికంగా గుండెపోటుకు గురై భౌతికంగా కుటుంబానికి పార్టీకి అందనంత దూరము ప్రయాణించినప్పటికీ పేద ప్రజల గుండెల్లో కామ్రేడ్స్ హృదయాల్లో నిత్యం జీవించే జీవన సందేశాన్ని అందిస్తూనే ఉంటాడని ఆదివారం రోజున హనుమకొండలో విప్లవ జోహార్లు నివాళులు అర్పించిన కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మానవ హక్కుల ఉద్యమ నేత దొమ్మాటి ప్రవీణ్ కుమారులు పేర్కొన్నారు నక్క బాల్ మల్లేష్ గారు సోషలిజం కమ్యూనిజం గురించి చెప్పడం మాత్రమే కాదు ఆచరణ వాదిగా ఆచరణలో చేసి చూపించిన గొప్ప విప్లవ వీరుడు అమరుడు నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ వ్యక్తిగత జీవితం మాత్రమే జీవితం కాదని ప్రజల కోసము పార్టీ కోసము పనిచేయడం మహోన్నతమైన జీవితమని భావించి 40 సంవత్సరాల క్రితమే కులాంతర వివాహము చేసుకుని కులవర్గ పోరాటాలని సమంతరంగా నడిపించాలని బాటలు వేసిన మార్గదర్శకుడు నక్క బాలు మల్లేష్ విద్యార్థి యువజన వ్యవసాయ కార్మిక దళిత బహుజన పోరాటాలకు దిక్సూచిగా నిలిచాడు విడివిడిగా పోరాడుతున్న ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని భిన్న పార్టీల మధ్య వారధిగా కొనసాగిన నేత బాల్ మల్లేష్ ప్రజాస్వామ్య పరిరక్షణలో పాల్గొంటూ కష్టజీవుల పేద ప్రజల యొక్క హక్కుల సాధన కొరకు మరింత పట్టుదలతో పని చేయడం ద్వారానే ఆయన ఆశయ సాధనకు దోహదపడినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం నక్క బాలమల్లేష్ అమరత్వం పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి.!
## – హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, డిసెంబర్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : విద్యార్థులకు మెనూ ప్రకారం దైనందిన భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ చేశారు.

వసతి గృహం లోని వివిధ వసతులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు భోజన శాల, తాగునీటి సౌకర్యం, శానిటరీ,, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న దైనందిక భోజన సౌకర్యాలను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు సక్రమంగా అందే విధంగా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి మెనూ ప్రకారంగా భోజన సౌకర్యం కల్పిస్తున్న దైనందిక రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. తాగునీటి



సౌకర్యం సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఫిల్టర్ పాయింటును ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జిల్లా అధికారిణి శ్రీలత, గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత, వసతి గృహాల సంక్షేమ అధికారి కృష్ణ, హాస్టల్ వార్డెన్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆనాథల సేవలో తరిస్తున్న ఉప్పాల అంజయ్య.....

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1,(వుదయం ప్రతినిధి ),సంపాదన లోనే జీవితం అన్నట్టుగా ఉండే ఈరోజుల్లో వృద్ధులకు సేవ చేయడమే గొప్ప ఆస్తి అనుకునే ఉప్పాల అంజయ్య లాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట్ సింహపూరి కాలనీలో నివాసముండే అంజయ్య ఉప్పాల వృధాశ్రమంలో అందరికి అంజుబాబుగా పరిచయం ఉన్నవాడు అంజయ్యను చూడగానే మా అంజిబాబు వచ్చాడంటారు అది అతని సేవ నిరతికి నిదర్శనం. ఫార్మా కంపనీలో మేనేజర్ స్థాయి ఉద్యోగం, సమయం దొరకడమే తరువాయి అనాధ ఆశ్రమలలో సేవలు చేస్తూ గడపాలని నిర్ణయించుకొని వెళతాడు ఉద్యోగంలో బిజీగా ఉన్నా దొరికిన సమయాన్ని కుటుంబం కంటే అనాథ వృద్ధులకు సేవకు వినియోగించు కుంటాడు. ఇతనికి పాటలు పాడడం ప్యాషన్, సంగీతపరమైన అన్ని పాటలు ఆలపిస్తూ ఆల్ రౌండర్ అంజబాబుగా అందరి మన్ననలు అందుకున్నాడు. వృద్ధులకు సేవ చేస్తూ భక్తి పాటలు పాడుతూ వారిని ఆనంద పరుస్తుంట్టాడు. చిన్నప్పటి నుండి సేవాదృకృధం ఎక్కువే అని చెప్పాలి. గతంలో విద్య బోధిస్తూ హైస్కూల్ లో విద్యావాలంటీర్ గా



అనుభవంతో మంచి పేరు తెచ్చుకున్నాడు. సంగీతపరమైన అన్ని పాటలు ఆలపిస్తూ ఆల్ రౌండర్ అంజబాబుగా అందరి మన్ననలు పొందాడు. ఊరి శివాలయంలో పూజలు స్వయంగా చేయడం, భక్తి కార్యక్రమాలు ప్రతి ఏటా శివరాత్రికి ఉత్సవాలు జరిపించడం వంటి భక్తి తత్పరత ఎక్కువే అని చెప్పాలి. అనాధ ఆశ్రమంలో తనకు తగ్గ సాయం చేయడం, ఓల్డ్ ఏజ్ హోమ్ లో వారితో గడపడం, కలిసి భజనలు చేయడం మక్కువ, కళల పట్ల, పాటల పట్ల ఎక్కువ ఆసక్తి ఇప్పటి వరకు స్టార్ మేకర్ సింగింగ్ ఆప్ లో పదివేల పైచిలుకు పాటలు, వెరిఫైడ్ సింగర్ అవార్డు సైతం అందుకున్నాడు.

# పెద్దపల్లి ధాన్యం కొనుగోళ్లలో అగ్రస్థానం



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్, 1 (వుదయం) ప్రతినిధి ప్రతినిధిధాన్యం కొనుగోళ్లలో 90% పూర్తికటింగులు లేని కొనుగోళ్లకు సవాల్

మాజీ మంత్రి హరీష్ మీద విమర్శలుఎస్సారెస్పీ నీటి వినియోగంపై చర్చమంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్షలో పాల్గొన్నారుపెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ల 90% పారదర్శకంగా పూర్తయ్యాయని, రైతులకు రెండు రోజుల్లోనే చెల్లింపులు జరిగాయని ఎమ్మెల్యే విజయరమణ పేర్కొన్నారు. కటింగులు లేని ధాన్యం కొనుగోలుకు ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.ఎస్సారెస్పీ నీటి ప్రణాళికా వినియోగంఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎస్సారెస్పీ నీటిని సరైన ప్రణాళికతో వినియోగించాలని మంత్రులు, ప్రజా ప్రతినిధులు సూచించారు.

సమావేశంలో ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో మెరిసిన విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్,1 (వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్: ప్రభుత్వ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. కాల్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలు:ప్రథమ స్థానం: పెగడపల్లి హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని పి. రష్మిత.ద్వితీయ స్థానం: కాల్వ శ్రీరాంపూర్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి వి. చరణ్.తృతీయ స్థానం: కూనారం హైస్కూల్ విద్యార్థిని కె. గ్రీష్మఅభినందనలు:విజేతలను మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల చదువుతో పాటు ప్రజ్ఞాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయుక్తమని ఎంఈఓ మహేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శాస్త్రీయ విధానం అమలవుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు అతిథులు పాల్గొన్నారు.

# పి యస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితమెగా వైద్య శిబిరం

## – ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాగంరెడ్డి గోవిందరెడ్డి



మేళ్లచెరువు/ హుజూర్నగర్ డిసెంబర్ 1 (ప్రుదయం ప్రతినిధి):సూర్యా పేట జిల్లా మేళ్ళచెరువు మండల కేంద్రంలో ఆదివారం పియస్ఆర్ (పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేళ్ళ చెరువు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు
.ఈ యొక్క వైద్య శిబిరానికి. ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కు చెందిన న్యూరో సర్జన్ , గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ,యురాలజిస్ట్, జనరల్ మెడిసిన్ కార్డియాలజిస్ట్,,, వంటి పలు వైద్య విభాగాల వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని మేళ్ళ చెరువు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలకు దాదాపుగా 425 మందికి ఉచితముగా చూసీ పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మేళ్లచెరువు మండల ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శాగం రెడ్డి గోవిందరెడ్డి ప్రారంభించడం జరిగింది . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఉచిత వైద్య శిబిరానికి అశేష స్పందన లభించిందని అన్నారు. ఈసందర్భంగా మేళ్ళ చెరువు ఎస్సై పరమేష్ మాట్లాడుతూ మెడికల్ క్యాంప్ కార్యక్రమాలు ప్రజలుకు నిర్వహించినందుకు ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. మండల ప్రాంతాలకు వచ్చి ప్రజల యొక్క ఆరోగ్య విషయాలు పట్ల తగిన జాగ్రత్తలు వహిస్తున్నటువంటి కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందానికి క్యాంపుకు విచ్చేసిన పలు గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఈసీజీ, బీపీ,,షుగర్, టుడి ఎకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమ్ రెడ్డి బాబురెడ్డి , వైద్యం సిబ్బంది , కిమ్స్ హాస్పటల్ స్టాఫ్, మేనేజర్ హసన్ షరీఫ్, కాకర్లమూడి అనిల్, ఉపేందర్ ,పాక రవికుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# శ్మశానం కు వెళ్ళాలంటే ఏరు దాటల్సిందే.



తిరుపతి జిల్లా,చంద్రగిరి, యర్రావారిపాలెం, డిసెంబర్ 01(ప్రుదయం ప్రతినిది): మండలంలోని ఉదయమాణిక్యం పంచాయతి పుట్టావాండ్లపల్లి హరిజనవాడకు చెందిన చిన్నస్వామిఅనే వ్యక్తి అనారోగ్యంతో మరణించాడు. దహన సంస్కారాలు నిర్వహించి శ్మశానంకు తీసుకపోవాలంటే గాజలేరు నీటి ప్రవాహం దాటాల్సి వచ్చింది.ఈ గ్రామం స్వాతంత్ర సమరయోధులు,మాజీ కేంద్ర మంత్రి పెద్దిరెడ్డితిమ్మారెడ్డి స్వగ్రామం. చాలా సంవత్సరాలు గా అనేక సార్లు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు వంతెన నిర్మాణం చేపట్టాలని వినతులు సమర్పించినా ఫలితం శూన్యం. చనిపోయిన వ్యక్తి ని కడసారి చూపు చూసి పిడికెడు మట్టి వేద్దామన్న అవకాశం లేక కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారని గ్రామ నివాసి పాటూరు రెడ్డెప్ప గ్రామం లోని యువకులు ఆవేదన రక్తంచేశారు. ఈ గ్రామంలో ఎస్ సి, బి సి, ఒసీ ల కుటుంబాలు పొలాల వద్ద కు, కనీసం బహర్భ్యూమికి వెళ్ళాలన్న నరకయాతనే గాజలేరు దాటాలంటే ఈ ఏరు సుమారు 10 అడుగులు లోతు వరకు నీరు ప్రవహిస్తోంది తలకోన అడవుల్లో వర్షం పడితే ఈ ఏరు దాటాలంటే తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవలసిందే.ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక దృష్టి పెట్టి వంతెన నిర్మించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# తలకోన జలపాతం వద్ద ఆంక్షలు.



తిరుపతిజిల్లా,చంద్రగిరి, యర్రావారిపాలెం, డిసెంబర్ 01(ప్రుదయం ప్రతినిది): తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలపాతం వద్ద అటవీ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు. పెంగల్ తుఫాను ప్రభావంతో తలకోన జలపాతం నీటి ఉధృతి పెరిగింది. దీంతో సందర్శకులను జలపాతం వద్ద కు నాలుగు రోజులు పాటు రావద్దంటూ ముందస్తు జాగ్రత్తల్లో బాగంగా అటవీ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు.

# నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ భరోసా





ధర్మపురి,డిసెంబర్ 01(ప్రుదయం విలేఖరి): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచి ఆర్థిక భరోసాను అందించి ఆదర్శంగా నిలిచింది మండలంలోని నేరెళ్ల గోవిందు పల్లె కాంగ్రెస్ పార్టీ శాఖలు, వివరాల్లోకి వెళితే నేరెళ్ల గ్రామానికి చెందిన బొడిగ బుచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి 10 వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని, రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈదునూరి వేణుగోపాల్ కు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నేరెళ్ల గోవిందుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శాఖ అధ్యక్షులు కాసారపు బాలగౌడ్ పురం శెట్టి మల్లేశం లు అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్స్ మెరుగు పరుశురాం తోట్ల రాజన్న సింగల్ విండో వైస్ చెర్మన్ శేర్ల రాజేశం మాజీ ఎంపీటీసీ ఇంద్రాల మల్లేశం నాయకులు జంజూరు అశోక్ మడిశెట్టి లక్ష్మణ్ చాకినం వెంకన్న మామిడిపెల్లి గోపాల్ తీగల తిరుపతి ఉడుత మల్లేశం వేముల చంద్రయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రగిరి ప్రజలు శ్రీవారి దర్శన భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే పులివర్తి నాని.

## – చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధితోపాటు,ఆధ్యాత్మికతను పెంచుదాం.



తిరుపతి జిల్లా,చంద్రగిరి, డిసెంబర్ 01(ప్రుదయం ప్రతినిది): నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి మండలాల్లోని ప్రజలకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నారని... దానిని ప్రతి ఒక్క భక్తుడు సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధితోపాటుగా ప్రజలలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఆలోచనతో ఈ చర్యలు చేపట్టాం. మూడవ తేదీ న దర్శనం కల్పించనున్నారని అందుకోసం రేపు ఉదయం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు మహతి ఆడిటోరియం లో టోకెన్లను జారీ చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకుని వచ్చి టోకెన్లను పొందవచ్చని తెలిపారు.
చంద్రగిరి ప్రజలకు దర్శన భాగ్యం కల్పించడం గొప్ప విషయం అని అందుకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, తిరుమల తిరుపతి ధర్మకర్తల మండలి చైర్మన్ బిఆర్ నాయుడుకి, ధర్మకర్తల మండలి సభ్యులకు, అలాగే టిటిడి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి నెంబర్ వన్ కేడి కేసీఆర్

## టీపీసీసీ గద్వాల అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరూర్ రవి..



(గద్వాల డిసెంబర్ 01 ప్రుదయం ప్రతినిధి) గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదని అంతకు ముందు ఉన్నటువంటి మా కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలతో రైతు ప్రతి ఎకరంలో పంట పండించాలని లక్ష్యంతో ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేసిందని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి అన్నారు.. ఈ సందర్భంగా ధరూర్ రవి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని అక్కడక్కడ 10.20 శాతం పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వందల వేల కోట్ల రూపాయలను తమ పార్టీ మంత్రివర్గను ఎమ్మెల్యేలను ధనవంతులుగా చేయడానికి మాత్రమే నిధులను మంజూరు చేసిందని ఇప్పటివరకు గద్వాల్ నియోజకవర్గంలోని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన గుడ్డెందొడ్డి,ర్యాలంపాడు,నాగర్ దొడ్డి రిజర్వాయర్ లకు పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయలేదని, ఇప్పటికీ పనికిరాని రిజర్వాయర్లు నీటిని నిల్వ చేసి రైతులకు నీరు ఇచ్చిన పాపాన్న పోలేదాని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసంపూర్తి పనుల పేరుతో అక్రమంగా దోచుకున్న మంత్రులను ఎమ్మెల్యేలను ప్రశ్నించే తత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులలో లేక ఉమ్మడి మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేయడం మనుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా రైతులను గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసినట్లు ప్రసంగించలేదని తమ ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మొదలుపెట్టాలని ధరూర్ రవి అన్నారు.. ఎలాంటి నిధులు జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి వందల కోట్లు ప్రకటించలేదని మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులలారా టిఆర్ఎస్ పార్టీ తరఫునుండి గెలిచినటువంటి స్థానిక ఎమ్మెల్యే గద్వాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరినటువంటి ఆయనపై ఎందుకు మాట్లాడట్లేదు బిఆర్ఎస్ నాయకుల్లారా అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాం, పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేయను అభివృద్ధి ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తావని అడగడానికి మీకు చేతకాదా గెలిచిందొక పార్టీ చెప్పేది ఒక పార్టీ అంతా ఒకటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చే విధంగా బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇంకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విమర్శలు చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేస్తునను అని అన్నారు

# తక్షణమే పేస్కేల్ అమలు చేయాలి



అందోల్ , డిసెంబర్01(ప్రుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం లో మండల వనరుల కార్యాలయం ఎదుట దీక్ష ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ నేటి వరకు హామీ ఇచ్చారు కానీ మాకు పట్టించుకోవడం లేదంటూ ఇప్పటికైనా స్పందించి తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రీ ఎగేజ్ విధానం తొలగించాలి. తమకు 12 నెలల వేతనం ఇవ్వాలంటూ అలాగే జీవిత బీమా ఆరోగ్య భీమా 10 లక్షల రూపాయలు వరకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇప్పి వెంకటేశం. జనరల్ సెక్రెటరీ బి బాలరాజ్ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య జిల్లా మెసెంజర్ బసన్న గారి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి టి ఐ శంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# వైభవోపేతంగా కార్తీకమాస ముగింపు అనంత దీపోత్సవం







ధర్మపురి డిసెంబర్ 0 1(ప్రుదయం విలేకరి): ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం కార్తీక మాసం ముగింపు సందర్భం గా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయం నుంచి మేళతా ళాలతో మహిళలు మంగళ హారతులతో గోదావరి నది మంగళి ఘాట్ వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వైభవోపేతంగా అనంత దీపోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం శివలింగమునకు రుద్రాభిషేకం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.కార్తీక మాసం చివరి రోజు కావడంతో గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సారి కార్తీక మాస అనంత దీపోత్సవం లో పాల్గొనడం సంతో షంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా కార్తీక మాసం చివరి రోజు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎండోమెంట్ అధికారుల సూచనల మేరకు మహిళలకు వాయనలుగా చిరుకనుకలను అందజేశారు.రాబోయే గోదావరి పుష్కరాలకు వేదపండితులు, అధికారులు సహకారంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో దేవస్థానం కార్యనిర్వ హణాధికారి సంకటాల శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్స్ వేముల.నాగలక్ష్మి రాజేష్, సంఘనబట్ల. సంతోషి దినేష్,జక్కు.పద్మ రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వేదపం డితులు బొజ్జ రమేష్ శర్మ ,ముత్యా ల శర్మ ,పాలెపు ప్రవీణ్ కుమార్, సూపరింటెండెంట్ కిరణ్,ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యు లు,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాన్, జూని యర్ అసి స్టెంట్ తిరుపతి,అభిషేకం పురో హితులు బొజ్జ సంతోష్ కుమా ర్,సంపత్ కుమార్,రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# కావడిగుండ్లలో నూజివీడు సీడ్స్ వారి పర్యటన

## –పత్తి విత్తనాల్లో అధిక పంట పండిన ఆద్య విత్తనం క్షేత్ర సందర్శన




అశ్వరావుపేట డిసెంబర్01(ప్రుదయం ప్రతినిధి): ఎన్ సి ఎస్ 1134 ఆద్య క్షేత్ర ప్రదర్శన ఆదివారం రోజు అశ్వారావుపేట మండల పరిధిలోని కావడిగుండ్ల గ్రామంలో ఆకుల రాంబాబు పొలంలో ఆద్య క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు డిస్ట్రిబ్యూటర్ కుంచు మల్లిఖార్జునరావు మరియు మేన్ని పాండురాజు సమక్షంలో పది గ్రామాలకు సంబంధించిన సుమారు 250 మంది రైతులతో అధిక దిగుబడి సాధించిన ఆకుల రాంబాబును ఘనంగా సన్మానించడం జరిగింది. కంపెనీ ప్రతినిధులు కృష్ణార్జునరావు మాట్లాడుతూ అధిక దిగుబడి సాధించిన రైతును అభినందిస్తూ పలు సూచనలు చేశారు. ఆద్య విత్తనం అధిక దిగుబడి సాధించడమే కాక రాగల రోజులలో మానవ వనరులు తగ్గిపోతున్న సందర్భంగా ఆద్య విత్తనం అధిక సాంద్రత కు అనువైన విత్తనం కావడం వలన రాగల రోజులలో మిషన్ తో పత్తి తీయుటకు అనువు గా ఉంటుందన్నారు. 90లి30 సెంటీమీటర్ల దూరం తో మొక్క నాటినట్లుఐతే సుమారు1 ఎకరానికి 14500 మొక్కలు ఉంటాయి. అందువలన మామూలు సేద్యం తో పోల్చుకుంటే సుమారు 45 రోజులకు ముందు పంట రావటమే కాక, గులాబి రంగు పురుగు భారీ నుంచి తప్పించుకొనటమే కాక నాణ్యమైన పత్తి పండిచటమే కాక మార్కెట్ లో అధిక ధర లభిస్తుందన్నారు. మరల వున్న పత్తి ని తొలిగించి రబీ పంటలైన మొక్క జొన్న ,పెసర,మినిము, లాంటి పంటలు పండించడానికి అనువుగా ఉంటుంది. తద్వారా 70 శాతం పత్తి ముందుగా రావటమే కాక రబీ సాగుకు అనుకూలంగా ఉంటుందన్నారు. దీని ద్వారా రైతు మంచి దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ఉద్యోగులు కృష్ణార్జునరావు, రసూల్, వివిధ గ్రామాల రైతాంగం ఆకుల బాబురావు, బాడిస లక్ష్మణరావు, మేన్ని రాంబాబు, వాసం బుచ్చిరాజు, వాసం రమేష్, ఎం శ్రీను, చంద్రరావు వివిధ రైతులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనా - ప్రజా విజయోత్సవాలు...

## విద్యార్థులను అభినందించిన కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్






సంగారెడ్డి జిల్లా / జహీరాబాద్, డిసెంబర్01(ప్రుదయం ప్రతినిధి): ప్రజా పాలన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా ప్రుదయం దినపత్రిక జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రజాపాలనా – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం స్థానిక బాలికల పాఠశాల కోహిర్ లో నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మొదటిరోజు "పునరుత్పాదక వనరులు" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో దిగ్వాల్, కవేలి, కోహిర్ ప్రభుత్వ మరియు టెర్మిస్ పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు హసీబ్ ఉద్దీన్ వికార్, ఇలియాస్, హమీదోద్దీన్ సయిద్, హాజ్రా బేగం, డిలీషాద్ బేగం, జర్నప్ప, భానుశ్రీ, డాక్టర్ వసంత రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తెలుగు మీడియం కోహిర్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నరేష్ ప్రథమ స్థానంలో, ఉర్దు మీడియం నుండి కవేలి పాఠశాలకు చెందిన మస్రత్ బేగం ప్రథమ స్థానంలో, ద్వితీయ స్థానంలో షాయిస్తా బేగం నిలిచారు. ఇంగ్లీష్ మీడియం నుండి టెర్మిస్ కోహిర్ బాలికలు పి. మహేశ్వరి ప్రథమ స్థానంలో, పి. దివ్యకృప ద్వితీయ స్థానంలో, రంషా తబస్సుమ్ తృతీయ స్థానంలో నిలిచారు. వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థులను కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ అభినందించి, ప్రభుత్వం పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయిలో నిలిచి రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని తెలిపి, గెలుపొందిన వారికీ బహుమతులు అందచేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కి వ్యతిరేకంగా పని చేస్తాం...

### మున్నూరు కాపులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం...
### తెలంగాణలో మున్నూరు కాపులను అణిచివేసేందుకు కుట్ర...
### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్



కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందున స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు వ్యతిరేకంగా పని చేస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు ఆదివారం హుజూర్ నగర్ లో మున్నూరు కాపు సంఘం కార్తీక వనభోజనం మహోత్సవానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరులతో అయన మాట్లాడారు తెలంగాణలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మున్నూరు కార్పొరేషన్ బదులుగా సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు కాపులకు చెప్పడం శోచనీయమన్నారు తెలంగాణ వచ్చిన తరువాత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయకపోవడం సరికాదన్నారు కాపు కార్పొరేషన్ సంబంధించి జీవోను కూడా విడుదల ఎనిమిది నెలలు గడిచిన అమలు చేయకపోవడం అన్యాయం చేస్తున్నారన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ మాదిగానే కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేశారన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మున్నూరు కాపులను ఆదుకుంటామని ప్రకటించారని తెలిపారు తెలంగాణలో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు కూడా మున్నూరు కాపుల మోసం చేయడం అందరూ బాబు సమాజాన్ని మోసం చేయడమేమన్నారు తెలంగాణలో మున్నూరు కాపులు 60 లక్షల మంది ఉన్నారని వచ్చే ఎన్నికల్లో కాపులను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఎమ్మెల్యే ఎంపీ ముందు మున్నూరు కాపులకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిజ స్వరూపాన్ని బయటపెట్టి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మున్నూరు కాపులకు ఎమ్మెల్యే టికెట్ల విషయాలు అన్యాయం చేశారని ఆవేదన చెందారు గత అసెంబ్లీ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు ఉండగా ఇప్పుడు అసెంబ్లీలో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు ఆర్థికంగా రాజకీయంగా మున్నూరు కాపులను అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని విమర్శించారు ఓట్లు మావి సీట్లు మాకు కావాలని పేర్కొన్నారు జనాభా ప్రకారం ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించకుండా కాపులను నిర్లక్ష్యం చేశారన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో మున్నూరు కాపు భవనానికి అయిదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ప్రతి జిల్లా కేంద్రములో బాల బాలికల హాస్టలు భవనం కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ కమిటీ మెంబర్స్ నియమించి 3 వేల కోట్ల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసినా వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు మున్నూరు కాపులు తెలంగాణలో రాజకీయ బలమైన శక్తిగా ఏర్పడాలని పిలుపునిచ్చారు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలో పదవీకాలం పూర్తయిన జిల్లా కమిటీలను కొత్తగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గ్లోబల్ అసోసియేషన్ ఫౌండింగ్ మెంబర్ రజనీకాంత్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు లీగల్ సెల్ కన్వీనర్ ఊస రఘు వుసా రఘు సూర్యాపేట మున్నూరు కాపు ట్రస్టు అధ్యక్షులు గాలి శ్రీనివాస్ జిల్లా ఎన్నికల పరిశీలకులు చేదలు సత్యనారాయణ కొలపాట వెంకటేశ్వర్లు ధూళిపాల ధనంజయ నాయుడు అంబటి నాగేశ్వరరావు వుసా పురుషోత్తం శ్రీనివాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి....

### రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
### రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి...
### సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్ లో అమ్మకుండా చర్యలు...
### లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ...
### 10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం...
### తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి...
### ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులు పౌరసరఫరాల విభాగం పై సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్





కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్ చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం కలికోట సూరమ్మ ప్రాజెక్టు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం రామగుండం ఎత్తిపోతల పథకం ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు ధాన్యం సేకరణ కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలన్నారు రోళ్ళ వాగు పై క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్ నిర్వహణకు నిధులు కేటాయించలేదని ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామన్నారు రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు నీటి కేటాయింపులప్రక్రియ పూర్తి కావాలన్నారు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని 2 లక్షల రుణమాఫీ సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు పోతారం ఎత్తిపోతలకు పథకం భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందన్నారు రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారన్నారు జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు గురుకులాలు సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్ ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామన్నారు గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు మలక్ పేట రిజర్వాయర్ కాలువ అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ సాగునీటి ప్రాజెక్టులు ధాన్యం కొనుగోలు సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కవ్వంపల్లి సత్య నారాయణ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి వేణు జె అరుణ శ్రీ అదనపు కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు పౌర సరఫరాల శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు...

కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 2024 డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక పారిశుధ్ద్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల ప్రకారం కోరుట్ల పట్టణ అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని ప్రతి వార్డులో మెయిన్ డ్రైనేజీలు వార్డులలో ఉన్న మురికి కాలువలు తీయించి ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించబడుతుందని తెలిపారు



ఈకార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మున్సిపల్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మున్సిపల్ జవాన్లు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరం...



కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సి ప్రభాకర్ భవన్లో ఆదివారం స్వేచ్ఛ సాహిత్య సేవ సమితి ఆధ్వర్యంలో సురేఖ నర్సింగ్ హోమ్ ప్రముఖ వైద్యులు సోమేశ్వర్ శ్రీకాంత్ సాయి నవ్య ల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు

ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని స్వచ్ఛ సాహితీ సేవా సమితి నేతలు తెలిపారు సురేఖ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ సోమేశ్వర్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ సాయి నవ్య తోపాటు సుమారు 200 మందికి ఉచిత ఈసీజీ 2డికో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ సాహితీ సమితి అధ్యక్షులు రాస భూమయ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న సేవలో సినీ హీరో శ్రీకాంత్

**ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01( వుదయం ):తెలుగు సినీ ఇండస్ట్రీకి చెందిన. ప్రముఖ హీరో శ్రీకాంత్,నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ లు కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నటులకు వేదోచ్చరణతో స్వాగతం పలికారు.ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ రావు శేషవస్త్రం కప్పి వారికి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈసందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ కార్తిక మాస చివరి ఆదివారం నేపథ్యంలో కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్తీకమాసం నేపథ్యంలో ఈ మాసం మొత్తం ఉపవాసం చేశానని చెప్పారు.కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అంజయ్య,పర్యవేక్షకులు గుండి హరిహర్నాథ్, సునీల్ ,ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ లు ఉన్నారు.

# సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ మృతి తీరనిలోటు

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్**

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01( వుదయం ) :సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ గుండె పోటుతో మరణించడం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరనిలోటని జగిత్యాల జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు.బాల మల్లేష్ మృతికి భూమేశ్వర్ సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి దశ నుండి యువజన నాయకుడిగా, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి , ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి , జాతీయపార్టీ కౌన్సిల్ సభ్యుడుగా పనిచేసి ప్రజల్లో, పార్టీలో మంచి గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు.

వారి హట న్మరణం పార్టీకి తీరనిలోటని చెబుతూ మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ మండల కన్వీనర్ శనిగరపు ప్రవీణ్, సీపీఐ మండల నాయకులు రాచర్ల సురేష్, బొమ్మెన పురుషోత్తం, సుంకె ప్రకాష్, దుడ్డేలా మల్లేష్, బరిగేలా సురేష్, మంతెన రాజు, మంతెన స్వామిలు మల్లేష్ మృతి పట్ల సంతాప0 తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## గుడ్లు ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తే డేంజర్



గుడ్లని ఫ్రిజ్‌లో స్టోర్ చేయడం మనలో చాలామంది చేసే పని. కానీ, ఫ్రిజ్‌లో ఎగ్స్‌స్టోర్ చేయడం 'యమా డేంజర్' అంటున్నారు నిపుణులు. ఫ్రిజ్?లో రోజుల తరబడి ఉంచిన గుడ్లని తినడం వల్ల ప్రొటీన్, క్యాల్షియం అందడం మాట అటుంచితే లేనిపోని జబ్బులొస్తాయని హెచ్చరిస్తున్నారు వాళ్లు. ఫ్రిజ్‌లో ఉన్న గుడ్లని బయటికి తీసినప్పుడు వాటి టెంపరేచర్ మారిపోయి పాడైపోతాయి. గుడ్ల పెంకులపై పెద్ద మొత్తంలో బ్యాక్టీరియా ఏర్పడి అది గుడ్డు లోపలకి పోతుంది. అలాంటి గుడ్లు తినడం వల్ల అనారోగ్య సమస్యలొస్తాయి. అందువల్ల గుడ్లని ఫ్రిజ్‌లో స్టోర్ చేయడం మంచిది కాదు అంటున్నారు హెల్త్ ఎక్స్‌పర్ట్స్. మరీ ముఖ్యంగా ఆరోగ్యం పేరుతో పిల్లలకు బ్యాక్టీరియా నిండిన గుడ్లు పెట్టొదంటున్నారు. మామూలు గది ఉష్ణోగ్రతలోనూ చాలా రోజుల పాటు గుడ్లు పాడవకుండా ఉంటాయి. కాబట్టి ఇకనుంచైనా ఫ్రిజ్‌లో గుడ్లు స్టోర్ చేయొద్దు.

## ఉల్లిపాయ వల్ల ఎన్ని లాభాలో తెలుసుకోండి...



మనకు ఒంట్లో ఏ సమస్య వచ్చినా కాని మనం డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. కాని మనకు వచ్చే అన్ని సమస్యలకు పరిష్కారం మన చేతిలోనే మన వంటినీట్లోనే వుంది. మన వంటింట్లో దొరికే పచ్చి ఉల్లి పాయ వల్ల ఎన్ని ఆరోగ్యవంతమైన ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకోండి...పచ్చి ఉల్లిపాయ మన శరీరంలో పేరుకుపోయి వున్న వున్న చెడు కొవ్వు ని తగ్గించడంలో సాయం చేస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పచ్చి ఉల్లిపాయలో ఉండే విటమిన్ సీ, ఫైటో కెమికల్స్ ఇమ్యూనిటీని పెంచుతాయి. స్టమక్ కాన్సర్, కొలొరెక్టల్ కాన్సర్లని ప్రివెంట్ చేయడంలో ఉల్లిపాయ ప్రధాన పాత్ర పోషిస్తుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ని రెగ్యులేట్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఉల్లిపాయ రసం, తేనె కలిపి తీసుకుంటే జ్వరం, జలుబు తగ్గుతాయని అంటారు.పచ్చి ఉల్లిపాయలు నమలడం వల్ల నోట్లో ఉన్న బ్యాక్టీరియా పోతుంది, ఫలితంగా దంతక్షయం, చిగుళ్ళ సమస్యలు వంటివి ఉండవు. చిన్న ఉల్లిపాయ ముక్కని ముక్కు కింద ఉంచుకుని వాసన చూస్తే ముక్కు లో నుండి రక్తం కారడం కారిపోతుంది అని చెబుతారు.జుట్టుకీ, చర్మానికీ అవసరమయ్యే కొలాజెన్ ఉత్పత్తిలో ఉల్లిపాయ లో ఉండే సీ విటమిన్ హెల్ప్ చేస్తుంది.జలుబు, దగ్గు, గొంతు మంట, ముక్కు కారడం వంటి సమస్యల నుండి రిలీఫ్ ని ఇస్తుంది. అప్పుడే తరిగిన ఉల్లిపాయ లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రాపర్టీస్ ఎక్కువగా ఉంటాయి.ఉల్లిపాయల్లో ఉండే ఫోలేట్ వలన బాగా నిద్ర పడుతుంది, మంచి ఆకలి వేస్తుంది, డిప్రెషన్ దరి చేరకుండా ఉంటుంది.

## సడెన్‌గా బీపీ డౌన్ అయితే ఏం చేయాలి ?



మనలో అధిక శాతం మంది హైబీపీ సమస్యతో బాధపడుతుంటారు. అయితే నిజానికి కొందరికి లోబీపీ సమస్య కూడా ఉంటుంది. అలాంటి వారు లోబీపీతో ఒక్కోసారి స్పృహ తప్పి పడిపోతుంటారు. లేదా అలా స్పృహ తప్పినట్లు అనిపిస్తుంటుంది. అయితే ఇలాంటి పరిస్థితి వస్తే ఏం చేయాలి సడెన్‌గా బీపీ డౌన్ అయితే వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోవాలి అంటే ఎవరైనా ఒక వ్యక్తి బీపీ డౌన్ అయితే అతనికి తల తిరుగుతున్నట్లు అనిపిస్తుంది. ముఖం వణికినట్లు ఉంటుంది. చేతులు, కాళ్లు కూడా వణుకుతుంటాయి. బీపీ డౌన్ అయ్యేందుకు కూడా అనేక కారణాలు ఉంటాయి. అయితే బీపీ డౌన్ అవ్వగానే ఎలక్ట్రోలైట్ ద్రావణం లేదా చక్కెర, ఉప్పు కలిపిన నీళ్లు లేదా నిమ్మరసం ఇవ్వాలి. ఇవేవీ అందుబాటులో లేవని అనుకుంటే కాఫీ తాగించాలి. దీంతో పరిస్థితి కొంత మెరుగు పడేందుకు అవకాశం ఉంటుంది. అలాగే స్వీట్లను కూడా తినిపించవచ్చు. లోబీపీ సమస్యకు సరైన డైట్‌ను పాటించడమే ఉత్తమ మార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

నిత్యం అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను సమయానికి తీసుకోవాలి. ముఖ్యంగా ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలి. అరటిపండ్లు, నట్స్, బొప్పాయి, ముల్లంగి, పాలకూర వంటివి తినాలి. అలాగే నిత్యం వాకింగ్ లేదా వ్యాయామం చేయాలి. యోగా, మెడిటేషన్ కూడా చేయవచ్చు. దీంతో శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా ఉంటుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది.

## నెలకు ఒక్కసారైనా వేప పుల్లతో పళ్లు తోమాలి..?



వేప పుల్లతో పళ్లు తోమటమా అది కుదిరే పని కాదులే అనుకుంటున్నారా? అయితే ఇది మీరు తెలుసుకుని తీరాల్సిన విషయం. రోజు కాక పోయినా నెలకోసారి అయినా వేప పుల్లతో పళ్లు తోముకుంటే మంచిదని చెబుతున్నారు వైద్య నిపుణులు. ఎందుకంటే వేపలో సూక్ష్మ జీవులను నివారించే యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. వేప పుల్లతో పళ్లు తోముకుంటే నోట్లో ఉన్న క్రిములు నిర్మూలించబడతాయి. దంతాలను దృఢంగా మార్చే శక్తి వేప పుల్లకు ఉంది. చిగుళ్ల సమస్యలు తగ్గుతాయి. వేప పుల్లను నమిలేప్పుడు దాంట్లోంచి నోట్లోకి వచ్చే ద్రవాలు దంత క్షయాన్ని నివారిస్తాయి. భవిష్యత్తులో కూడా దంత క్షయం రాదు. నోటిలో బాక్టీరియా ఎక్కువగా ఉంటే దుర్వాసన వస్తుంది. దీన్ని నివారించడంలోనూ వేప అద్భుతంగా పనిచేస్తుంది. తరచూ వేప పుల్లతో పళ్లు తోముకుంటే నోటి దుర్వాసన అసలు రాదు. వెనుకటి కాలంలో అందరూ వేప పుల్లతోనే పళ్లు తోముకునే వారు. పల్లె సీమలో ఇప్పటికీ వేప పుల్లనే వాడుతుండటం మనకు తెలుసు. పట్టణాల్లో వేప చెట్లు ఉన్నా.. వాటి వద్దకు వెళ్లి తెచ్చుకుని పళ్లు తోముకునేంత ఓపిక ఇప్పటి జనాలకు లేదు. కొన్ని సార్లు వేప పుల్ల పై పేస్ట్ వేసుకని తోముకునే ఉత్తములు ఉన్నారు. కొద్దిగైనా మారాలంటున్నారు దంత నిపుణులు. లేకపోతే దంతాలు పాడవుతాయని హెచ్చరిస్తున్నారు. నెలకు ఒకసారైనా ప్రయత్నం చేద్దాం.. పోయేదేముంది. దంతాలు మరింత కాలం మన్నికగా ఉండటం తప్ప..

## డయాబెటీస్ వాళ్ళు మటన్ తింటే ఏమౌతుందో తెలుసా..?



డయాబెటీస్ ఉన్న వాళ్ళు కొన్ని పదార్థాలు తినకూడదు అని అంటారు.. అయితే నాన్ వెజ్ తినవచ్చా లేదా అని చాలా మంది ఆలోచిస్తారు. ముఖ్యంగా మటన్ తీసుకోవడం వల్ల ఏదైనా నష్టాలు ఉన్నాయా లేదా లాభాలు ఉన్నాయా అనే విషయాల గురించి నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.. కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారాలను పూర్తిగా మానేస్తారు. కానీ నిజానికి అలా చేయాల్సిన పనిలేదు. డయాబెటిస్ నియంత్రణలో ఉన్నవారు ఏ ఆహారాన్ని అయినా సరే మితంగా తీసుకోవాలి. అంటే తక్కువ మోతాదు లో తీసుకోవాలి. దీని వల్ల ఎలాంటి సమస్యలు రావు. ఇక డయాబెటిస్ ఉన్నవారు అన్నీ రకాలా నాన్ వెజ్ లను తీసుకోవచ్చును.. అయితే ఉన్న దానికన్నా కూడా తక్కువ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. అమెరికా నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం డయాబెటిస్ ఉన్నవారు మటన్‌ను పూర్తిగా మానేస్తే మంచిది. ఎందుకంటే అందులో శాచురేటెడ్ ఫ్యాట్ ఉంటుంది. ఇది అస్సలు మంచిది కాదు. దీని వల్ల డయాబెటిస్ లేని వారిలో ఆ వ్యాధి వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది.. అంతేకాదు కొవ్వు అధికంగా శరీరంలో పేరుకు పోతుంది. దాంతో పాటుగా హార్ట్ స్ట్రోక్ కూడా వస్తుందని అంటున్నారు. మటన్ లో ఉంటే ఫ్యాట్ వల్ల శరీరానికి ఇంకా కొవ్వు వస్తుందని, అందువల్ల చికెన్ లాంటి వేడి వస్తువులను తీసుకోవడం మంచిదని న్యూట్రీషన్లు సూచిస్తున్నారు..
అయితే ఇనిస్టిట్యూట్ చెప్పినప్పటికీ మటన్‌ను పరిమితంగా తీసుకుంటే ఏమీ కాదని, డయాబెటిస్ నియంత్రణ లో ఉన్నవారు అందుకు కంగారు పడాల్సిన పనిలేదని వైద్య నిపుణులు అంటున్నారు. అయినప్పటికీ భయం చెందే వారు మటన్‌కు బదులుగా చికెన్, చేపలను తినవచ్చని, వాటిల్లో కొవ్వు తక్కువగా ఉంటుంది కనుక నిర్భయంగా వాటిని తీసుకోవచ్చని చెబుతున్నారు.. ఏదైనా కూడా లిమిట్ గా తీసుకోవడం వల్ల మంచిగానే ఉంటుంది.. ఎక్కువగా తీసుకుంటే అన్నీ నష్టాలే..

## పూజా సామగ్రి మెరిసే ఇలా..ఇంటింటి చిట్కాలు



హిందువులకు పూజా సామాగ్రిని తప్పక వాడుతుంటారు. వారి గృహాలలో వివాహ, యజ్ఞాలు, యాగా లు, సత్యనారాయణ వ్రతం, పండుగలు వంటి ఇతర పూజావేడుకల సమయంలో ఇత్తడి, వెండి, బంగారు, రాగి, పంచలోహాలు వంటి పూజాసామాగ్రిలా వాడుతుంటారు. తర్వాత వాటిని నిత్యం కొందరు వాడుతుంటారు మరికొందరు పక్కన పెడతారు. కాలం గడిచేకొద్దీ ఇవి నల్లబడుతుంటాయి. వేడుకల సమయంలో వాటిని శుభ్రం చేయాలంటే కష్టమే. ఏదో మీకు తెలిసిన విధానంలో వాటిని శుభ్రం చేస్తే, అవి తమ సహజతత్వాన్ని కోల్పోతాయి. అయితే పూజ వస్తువులు వాటి సహజతత్వాన్ని కోల్పోకుండా ఉండాలంటే వాటిని శుభ్రపరిచే తీరుకు సంబంధించిన కొన్ని జాగ్రత్తలు పాటించాలి. బంగారు వస్తువులు: బంగారు వస్తువులను బయటికి తీసిన కాసేపటిలోనే వాటిపై మట్టి చేరుకుంటుంది. ఇది మన కంటికి కనబడనంత సన్నగా ఉంటుంది. వాడిన తరువాత వాటిని వేడినీళ్లతో వేసి కడగాలి అటు పై కాస్త కోల్గేట్ పళ్లపొడిని తీసుకొని వాటికి పట్టించి సన్నని బ్రష్ సహాయంతో మురికిని తొలగించి వాటిని వెల్‌వెట్‌క్లాత్‌లో, బాక్స్‌లో గానీ పొందు పరచాలి.
ప్లాస్టిక్ డబ్బాలో, షాపులో ఇచ్చే జ్యుయెలరీ బ్లాక్‌లో వీటిని ఉంచకూడదు. వాటిలో రసాయనాలు కలపబడి ఉంటాయి. కాబట్టి బంగారం రంగుమారిపోతుంది. దీపపు కుందులు ఎక్కువగా వెండివే ఉంటాయి. అందులో నూనెపోయడం వత్తులు వెలిగించడం వల్ల నల్లబడతాయి.
ఆ నలుపు పోవాలంటే ఏదైనా బాత్‌సోప్ వాటికి అప్లయి చేసే పదినిమిషాల తరువాత కడిగేయాలి. వీటి తడి ఆరిన తరువాత గాలి తగిలే చెక్క బాక్సులో అమర్చి ఉంచాలి. వీటిని చల్లని నీటితో శుభ్రపరిస్తే చాలు. వేడినీటిని వీటికి అస్సలు తగలనీయకూడదు. ప్లాస్టిక్ కవర్‌లో అలాగే ఉంచేయవచ్చు. నిమ్మరసం, వెనిగర్, ఉప్పు కలిపిన మిశ్రమాన్ని ఇత్తడి వస్తువ్లలకు పదినిమిషాలు పట్టించి ఆపై కడిగేస్తే కొత్తమెరుపును సంతరించుకుంటాయి. లేదా కుక్కింగ్ ఆయిల్‌ని పట్టించి కడిగేసినా మంచి మెరుపు వస్తుంది. గాలి చొరబడని ప్రదేశంలో అమర్చాలి. రాగి వీటిని శుభ్రపరచడానికి ఇప్పుడు చాలా పౌడర్‌లు అందుబాటులో ఉన్నాయి. వేడినీళ్లలో సోప్‌వాటర్ వేసి కూడా శుభ్రపరచవచ్చు. కెచప్‌ని రాసి 5-10 నిమిషాల తరు వాత కడిగితే తిరిగి కొత్తవాటిలా అవుతాయి. గాలి తగలని చోట ఉండాలి.

## పడి లేచిన కెరటం



కొవిడ్-19కు త్వరలో వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తోందన్న ఆశలతో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ కుదుటపడుతున్నాయి. అంతర్జాతీయంగా అన్ని దేశాల్లో కార్యకలాపాలు సాధారణ స్థాయిలకు చేరుకుంటుండడంతో పాటు ఉద్యోగావకాశాలు మెరుగుపడుతున్నాయి. ఇదే సమయంలో పలు దేశాల స్టాక్ మార్కెట్లు వృద్ధి పథంలో సాగుతున్నాయి. కొవిడ్-19 దెబ్బకు ఈ ఏడాది మార్చిలో కనిష్ఠ స్థాయిలకు పతనమైన స్టాక్ మార్కెట్లు క్రమంగా కోలుకుని ప్రస్తుతం ఇన్వెస్టర్లకు సిరులు కురిపిస్తున్నాయి. గత ఏడాది చివరలో చైనాలో కొవిడ్-19 మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచమంతా అతలాకుతలమైంది. వ్యాధి కట్టడి కోసం అగ్రరాజ్యం మొదలుకుని అన్ని దేశాలు లాక్‌డౌన్ బాట పట్టాయి. దీంతో ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయి ప్రపంచ వృద్ధి రేటు మైనస్‌లోకి జారుకుంది. ఇదే సమయంలో భారత్ సహా అంతర్జాతీయంగా పలు స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఈ ఏడాది జనవరిలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి (బీఎస్ఈ) ప్రామాణిక సూచీ సెన్సెక్స్ 41000 స్థాయిల్లో ఉండగా కొవిడ్-19 వెలుగులోకి రావటంతో ఒక్కసారిగా పతనబాట పడుతూ వచ్చింది. ఇదే సమయంలో ఆ వ్యాధి కట్టడి కోసం మార్చి 23న భారత ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్‌తో సెన్సెక్స్ ఏకంగా 3,934 పాయింట్లు నష్టపోయి 25,980 స్థాయిలకు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 7,600 స్థాయిలకు పడిపోయాయి. కొవిడ్-19 మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు తలకిందులు కావటంతో అమెరికా సహా పలు దేశాలు ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు భారీ ఉద్దీపన ప్యాకేజీలను ప్రకటించాయి. అమెరికా ప్రకటించిన ప్యాకేజీలతో అక్కడి ఆర్థిక వ్యవస్థలో నిధుల లభ్యత గణనీయంగా పెరిగిపోయింది. పేరుకుపోయిన నిధులను.. పెట్టుబడులుగా మార్చేందుకు అక్కడి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) భారత్ వంటి వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్లలోకి వాటిని గుమ్మరించారు. ఇది భారత స్టాక్ మార్కెట్లకు ఎంతగానో కలిసివచ్చింది. ఎఫ్‌పీఐల నిధుల ప్రవాహం వెల్లువెత్తటంతో దేశీయ స్టాక్ మార్కెట్లు తారాజువ్వలా దూసుకుపోయాయి. మార్చి నెలలో ఒక వారం రోజుల పాటు పతన బాట పట్టిన మార్కెట్లు ఏప్రిల్ ఆరంభం నుంచి మళ్లీ బుల్ రన్‌ను కనబరిచాయి. ఎఫ్‌పీఐ పెట్టుబడులు వెల్లువెత్తటంతో ఏప్రిల్ 8న సెన్సెక్స్ ఏకంగా మళ్లీ 30 వేల మార్కును, నిఫ్టీ 8,700 మార్కును అధిగమించాయి. ఇక అప్పటి నుంచి భారత మార్కెట్లు మధ్యమధ్యలో చిన్న ఆటుపోట్లు ఎదుర్కొన్నా వాటిని అధిగమిస్తూ వచ్చాయి. ఇదే సమయంలో మార్కెట్లోకి వచ్చిన పబ్లిక్ ఇష్యూలు కూడా మంచి లాభాలతో లిస్ట్ కావటం కలిసివచ్చింది. బ్యాంక్ డిపాజిట్లు, చిన్న మొత్తాల పొదుపుపై వడ్డీరేట్లు తగ్గటంతో రిటైల్ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఈక్విటీల్లోకి మళ్లించటం కూడా స్టాక్ మార్కెట్ దూకుడుకు కారణంగా ఉంది.ఫైజర్, మోడెర్నా వంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ సంస్థలు కొవిడ్-19 వ్యాక్సిన్ ప్రభావశీలత ఆశించిన స్థాయిలో ఉందని ప్రకటించటం కూడా ఊపునిచ్చింది. ఆగస్టు, సెప్టెంబరు వరకు ఓ మోస్తరుగా ఉన్న ఆర్థిక, స్టాక్ మార్కెట్ల కార్యకలాపాలు అక్టోబరు నుంచి అమాంతం పెరిగిపోయాయి. కొవిడ్-19 వ్యాక్సిన్ మూడో దశ క్లినికల్ ప్రయోగాల్లోకి అడుగుపెట్టడమే ఇందుకు ప్రధాన కారణం. ప్రస్తుతం బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ.. జీవితకాల గరిష్ఠ స్థాయిల్లో ట్రేడవుతూ ఇన్వెస్టర్లకు కాసులు కురిపిస్తున్నాయి. మార్చి నెలతో పోల్చితే ఈ రెండు సూచీలు దాదాపు 70 శాతానికి పైగా పెరిగాయి. ప్రస్తుతం బీఎస్ఈ సెన్సెక్స్ 44 వేల పాయింట్లకు చేరువలో ఉండగా ఎన్ఎస్ఈ నిఫ్టీ ఈ నెల 24న జీవితకాల గరిష్ఠ స్థాయి 13 వేల పాయింట్లను అధిగమించింది. అక్టోబరు మొదటి వారం నుంచి ఇప్పటి వరకు చూస్తే భారత మార్కెట్లు 12 శాతం పెరగటం విశేషం. మరోవైపు మార్చి నెలలో భారతీయ ఈక్విటీ మార్కెట్లో ఎల్ఐసీ పెట్టుబడుల విలువ 5,500 కోట్ల డాలర్లుగా ఉండగా ప్రస్తుతం ఇది 8,600 కోట్ల డాలర్ల (రూ.6.36 లక్షల కోట్లు)కు చేరుకున్నాయి. అమెరికా కొత్త అధ్యక్షుడు జో బైడెన్ బాధ్యతలు చేపట్టగానే మరిన్ని ఉద్దీపనలు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది కూడా భవిష్యత్‌లో స్టాక్ మార్కెట్లకు కలిసిరానుందని అంచనా. అయితే మార్కెట్ల దూకుడును నిశితంగా గమనించాలని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కొవిడ్-19 కారణంగా చమురు, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు తగ్గటంతో స్టాక్ మార్కెట్లు, బంగారం వంటి విలువైన లోహాల్లోకి పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను మళ్లించారని వారంటున్నారు. మార్కెట్లోకి ఒకసారి వ్యాక్సిన్ వచ్చిన తర్వాత వీరు తమ పెట్టుబడులను ఈక్విటీల నుంచి భిన్న రంగాల్లోకి మళ్లించే అవకాశం ఉండడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించటం మంచిదని సూచిస్తున్నారు.

## ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో తీసుకోవాల్సిన పానీయాలు..



ఉదయం లేవగానే టీ, కాఫీల కోసం పరుగులు తీస్తారు. వేడి వేడి కాఫీ కడుపులో పడితే గానీ ఏ పని ముట్టుకోని వాళ్ళు చాలామంది ఉన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి కాఫీ, టీలు తాగడం అలవాటైపోయింది. అందుకే పొద్దున్న పూట టీ, కాఫీ కాకుండా ఇంకా తాగడానికి ఏమైనా పానీయాలున్నాయా అన్న విషయం కూడా గుర్తుకు రాదు. ఉదయం పూట టీ, కాఫీ కాకుండా తాగడానికి పనికొచ్చే ఆరోగ్యకరమైన పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పడుకుని పొద్దున్న లేచేసరికి కడుపు ఖాళీగా ఉంటుంది. సుమారు 12గంటల పాటు ఎలాంటి ఆహారం తీసుకోరు కాబట్టి, ఉదయం లేచి ఏది తాగినా శరీరం దాన్ని తొందరగా జీర్ణం చేసుకుంటుంది. పానీయాల వంటివి తాగితే శరీరానికి బాగా వంటబడుతుంది. ఐతే ఎలాంటి పానీయాలు ఆరోగ్యకరమైనవి, వేటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుంది అన్న విషయాలు తెలుసుకోవాలి. కిచెన్ లో ఉన్న వస్తువుల్లో చాలామటుకు ఉదయం పూట లేవగానే తాగడానికి పనికొచ్చేవే ఉంటాయి.

వాటిని తీసుకోవడం వల్ల ఆకలి బాగా వేయడంతో పాటు ఆరోగ్యం బాగుంటుంది. గోరువెచ్చని నీటిలో తులసి ఆకులను వేసుకుని తాగడం.
నిమ్మరసం, తులసి ఆకులు, తేనె, అల్లం తీసుకుని నీటిలో ఉడికించి తాగాలి. గోరువెచ్చని నీటిలో నిమ్మ రసాన్ని వేసుకుని తాగాలి. అల్లం, మిరియాలు, పసుపు తీసుకుని నీటిలో ఉడకించి తాగాలి.ఇవన్నీ కాకుండా కేవలం గోరువెచ్చని నీటిని తాగడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నిమ్మ, అల్లం, దాల్చిన చెక్క, పసుపు, నల్ల మిరియాలు, నీళ్ళూ, తేనె కలిపి తీసుకోవచ్చు. వీటన్నింటిలో దాదాపుగా నిమ్మ కామన్ గా ఉంది. అంటే ఉదయం పూట నిమ్మరసం తాగడం ఎంత మంచిదో ఈ విధంగా అర్థం చేసుకోవచ్చు. దానిలో ఉండే విటమిన్ సి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# సినిమా

## ఆఖరి అధ్యాయం మొదలు..

**'హరిహర వీరమల్లు' షూటింగ్‌లో జాయిన్ అయిన పవన్ కల్యాణ్**

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కల్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కల్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





## ఓటీటీలోకి వరుణ్ తేజ్ 'మట్కా'

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బర్మా నుంచి వైజాగ్‌కు శరణార్థిగా వస్తాడు వాసు (వరుణ్ తేజ్). ఓ హత్య చేసి చిన్నతనంలోనే జైలుకు వెళ్తాడు. అక్కడ రాటు తేలిపోతాడు. వాసు జైలు నుంచి విడుదలయ్యాక పూర్ణ మార్కెట్ లో కొబ్బరికాయల వ్యాపారి అప్పలరెడ్డి (అజయ్ ఘోష్) దగ్గర పనికి చేరతాడు. ఈ క్రమంలో చోటు చేసుకున్న ఓ గొడవలో కె.బి (జాన్ విజయ్) రౌడీ గ్యాంగ్‌ను ఎదురించిన వాసు.. అక్కడి నుంచి పూర్ణ మార్కెట్‌కు నాయకుడిగా, మట్కా కింగ్‌గా ఎలా ఎదిగాడు ? అనేది మిగతా కథ.

## నందమూరి నాలుగో తరం..

## ఎన్టీఆర్ హీరోయిన్‌ను పరిచయం చేసిన వైవీఎస్ చౌదరి

నందమూరి ఫ్యామిలీ నుంచి తెలుగు ఇండస్ట్రీలోకి నాలుగో తరం ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు నందమూరి తారకరామారావును వైవీఎస్ చౌదరి హీరోగా పరిచయం చేయబోతున్నాడు. 'న్యూ టాలెంట్ రోర్స్' బ్యానర్‌పై వైవీఎస్ చౌదరి సతీమణి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఆస్కార్ విజేతలు కీరవాణి సంగీతం, చంద్రబోస్ సాహిత్యాన్ని అందించబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి నందమూరి తారకరామారావు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా హీరోయిన్‌ను కూడా పరిచయం చేసింది చిత్రబృందం. ఈ మూవీలో ఎన్టీఆర్ సరసన.. తెలుగమ్మాయి వీణ రావు నటించబోతుంది అంటూ పరిచయం చేశారు మేకర్స్. ఈ సందర్భంగా వీణ రావు ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు. ఇక వీణ గురించి వైవీఎస్ మాట్లాడుతూ.. కొత్తవారిని పరిచయం చేయడంలో ఈ వైవీస్ ఎప్పుడు ముందుంటాడు. తన కెరీర్‌లో ఎంతోమంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేశాను. ఇప్పుడు వీణతో పాటు ఎన్టీఆర్‌ని కూడా పరిచయం చేయబోతున్నా. వీణ ఈ సినిమాతో పాటు మరెన్నో సినిమాలు చేయాలని కోరుకుంటున్నా అంటూ చెప్పుకోచ్చాడు.






## రామ్ చరణ్ సినిమాలో 'మీర్జాపూర్' మున్నా భయ్యా

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలిసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్య పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేందు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.

